సీఎం జగనన్న పాలన...సంక్షేమానికి చిరునామా

ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు

విశాలాంధ్ర-శృంగవరపుకోట : సీఎం జగనన్న పాలన...సంక్షేమానికి చిరునామా. కుల, మత, రాజకీయ, పార్టీలకు అతీతంగా సంక్షేమాన్ని అందించి రాష్ట్ర చరిత్రను తిరగరాసిన ఘనుడు సీఎం జగనన్న అని ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు అన్నారు. మన చిన్నారులు విద్యలో అభివృద్ధి కావాలన్నదే సీఎం జగనన్న ఆశయం అని ఎమ్మెల్సీ గుర్తు చేశారు. సి.ఎం. జగన్మోహన్ రెడ్డి మరోసారి ముఖ్యమంత్రి కావాలన్న దృఢమైన సంకల్పంతో, ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు తన నివాసమైన విజయనగరం జిల్లా ఎస్.కోట మండలం బొడ్డవర గ్రామం నుండి తిరుమల తిరుపతికి 43 రోజుల పాటు 820 కి.మీ.ల జయహో జగనన్న పాదయాత్రలో భాగంగా 15వ రోజు బుధవారం ఉదయం రాజమండ్రి - దేవరపల్లి జాతీయ రహదారిలో గోపీపట్నం గ్రామ సచివాలయం నుండి కృష్ణంపాలెం గ్రామ రహదారి మీదుగా దేవరపల్లి టోల్ గేట్ తరువాత గల దుర్గావిలాస్ హోటల్ వరకు మొత్తం 25 కిలోమీటర్ల మేర తనతో పాటు ఎస్.కోట నియోజకవర్గం నుండి తిరుపతి వరకు పాదయాత్రగా వెళ్ళుతున్న బయలుదేరిన 26 మంది నాయకులు, కార్యకర్తలు, అభిమానులు వెంటరాగా జయహో జగనన్న పాదయాత్రలో ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు నడిచారు.

- పాదయాత్రకు సంఘీభావం తెలిపిన గోపాలపురం ఎమ్మెల్యే తలారి వెంకటరావు..

సీఎం జగనన్న రెండోసారి ముఖ్యమంత్రి కావాలన్న సంకల్పంతో ఎమ్మెల్సీ రఘురాజు చేస్తున్న పాదయాత్రకు తూర్పుగోదావరి జిల్లా గోపాలపురం ఎమ్మెల్యే తలారి వెంకటరావు సంఘీభావం తెలియజేసి, ఎమ్మెల్సీతో కలిసి పాదయాత్ర చేసారు. మధ్యాహ్న భోజన విరామం అనంతరం కృష్ణంపాలెం గ్రామ రహదారి జంక్షన్ వద్ద ఎమ్మెల్సీ రఘురాజుని ఘనంగా సన్మానించారు. ఈ పాదయాత్రలో ఎమ్మెల్సీ రఘురాజుతో గోపాలపురం ఎం.పి.పి తుప్పల దుర్గారావు, ఎం.పి.టి.సి శెట్టి జగదీశ్వరరెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు కూచిపూడి సతీష్, ఏ.ఎమ్.సి చైర్మన్ గన్నమాని జనార్దన్, మండల జె.సి. ఎస్ ఇంఛార్జి కారుమంచి రమేష్, మండల మహిళా కన్వీనర్ కదాల హైమవతి, నాయకులు సాయి ఈశ్వర్రెడ్డి, విజయశేఖర్, శ్రీనివాసరెడ్డి, నరేష్, గోపీపట్నం గ్రామమునకు చెందిన కో-ఆపరేటివ్ బ్యాంకు సొసైటీ అధ్యక్షులు గుత్తికొండ అమృతరావు, మెంబర్లు సుబ్బారావు, సత్యనారాయణ, పలువురు గ్రామస్థులు, గ్రామ వాలంటీర్లు, దేవరపల్లి మండలమునకు చెందిన మండల పాలకవర్గ అధ్యక్షులు రాపాక సత్యారావు, గ్రామ పార్టీ అధ్యక్షులు కలిసి రాజు, పి.ఏ.సి.ఎస్ అధ్యక్షులు కవల శ్రీనివాస్, ఏ.ఎమ్.సి డైరెక్టర్ సాలి వేణు, పార్టీ ఎస్.సి సెల్ నాయకులు కడమటి బుజ్జిబాబు, గోపాలపురం మండలమునకు చెందిన ద్వారకా తిరుమల ఆలయ ట్రస్ట్ బోర్డు మెంబర్ అచంట అనసూయ, నియోజకవర్గ పార్టీ సోషల్ మీడియా కన్వీనర్ ఏ.సురేష్, తదితరులు పాల్గొన్నారు.

పాదయాత్రలో పాల్గొన్న ఎమ్మెల్సీ సతీమణి సుధారాజు..

పాదయాత్రలో విజయనగరం జిల్లా ఎస్.కోట మండలం నుండి, ఎమ్మెల్సీ సతీమణి శ్రీమతి ఇందుకూరి సుధారాజు, ఎస్.కోట వైస్ ఎం.పి.పి ఇందుకూరి సుధారాజు, ఎం.పి.టి.సి సింహాచలం, వార్డు మెంబర్ మామిడి కృష్ణవేణి, ఎస్.కోట తలారి గ్రామానికి చెందిన మాజీ ఎం.పి.టి.సి సిహెచ్.శ్రీనివాసరావు, పార్టీ నాయకులు అచ్యుతరామయ్య, వర్మ, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహించాలి : కలెక్టర్ నాగలక్ష్మి

విశాలాంధ్ర-వేపాడ: జిల్లా అంతటా ప్రకృతి వ్యవసాయ పద్ధతులను అవలంబించేలా రైతులను ప్రోత్సాహించాలని జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి కోరారు. వేపాడ మండల కేంద్రంలో ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తుల విక్రయ కేంద్రాన్ని బుధవారం కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సేంద్రీయ ఉత్పత్తులు ఆరోగ్యానికి ఎంతో మేలైనవని పేర్కొన్నారు. ప్రకృతి వ్యవసాయాన్ని మరింత ప్రోత్సాహించాలని అధికారులను ఆదేశించారు. వేపాడ మండలంలో ప్రకృతి వ్యవసాయ నిధి ఎంతో అనువుగా ఉంది. మండలంలోని సుమారు 13 గ్రామాల్లో పూర్తిగా ప్రకృతి వ్యవసాయం జరుగుతోంది. సేంద్రీయ పద్ధతిలో పండించిన కూరగాయలు, ఆకు కూరలను మండల కేంద్రంలో ప్రతీ సోమవారం ప్రత్యేక కేంద్రం ద్వారా విక్రయిస్తున్నారు. ఈ శిబిరంలో ప్రకృతి వ్యవసాయ పద్ధతిలో పండించిన ఆరు రకాల కూరగాయలు, ఆకు కూరలు, ములగ కాడలు, అరటిగెలలు, పప్పు ధాన్యాలు, చిరు ధాన్యాలు, చిరుధాన్య ఉత్పత్తులను విక్రయానికి ఉంచారు. ఈ మండలంలో సుమారు 20 సెంట్లలో 365 రోజులూ ఆదాయం వచ్చే విధంగా చేస్తున్న ప్రకృతి వ్యవసాయ నమూనాను కలెక్టర్ తిలకించి, ప్రకృతి వ్యవసాయ సిబ్బందిని ప్రత్యేకంగా అభినందించారు. నిరంతరం ఆదాయం వచ్చే ఎ గ్రేడ్ మోడల్ విధానంలో ఎకరానికి ఏడాదికి సుమారు రూ.2లక్షలు వరకు ఆదాయం సంపాదించవచ్చునని వ్యవసాయ అధికారులు కలెక్టర్‌కు వివరించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్, డిసిసిబి చైర్మన్ వేచలపు వెంకట చినరామునాయుడు, వ్యవసాయ శాఖాధికారి విటి రామారావు, ఉద్యాన శాఖాధికారి జమదగ్ని, ఏపిఐఐసీ జిల్లా మేనేజర్ ఆనందరావు, ఎంపిపి దొగ్గ సత్యవంతుడు, జెడ్‌పిటిసి ఎస్.అప్పలనాయుడు, ఎంపీడీఓ ఎస్‌ఎవెన్ పట్నాయక్, తహసీల్దార్ ప్రసన్నకుమార్, సిఎస్ఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి బేస్‌బాల్ పోటీల్లో జిల్లా జట్ల సత్తా

విశాలాంధ్ర-తెర్లాం/బాడంగి : మండలంలోని-బేస్‌బాల్ కోచ్ గొర్లె బంగారు నాయుడు గుంటూరు జిల్లా వెలిగండ్లలో ఈనెల 15, 16,17 తేదీల్లో జరిగిన స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ బేస్ బాల్ అండర్ 19 రాష్ట్ర స్థాయి పోటీల్లో విజయనగరం జిల్లా బాలికల జట్టు ద్వితీయ స్థానం, బాలుర జట్టు తృతీయ స్థానం సాధించి జాతీయ స్థాయికి అడుగుపెట్టారని,జాతీయ స్థాయి పోటీలు 2024 జనవరిలో ఛత్తీస్ ఘడ్ రాష్ట్రంలో జరుగునున్నాయి ఈ పోటీలకు ఎంపికైన వారు ఎం.శేఖర్, సిహెచ్ మహేష్ జడ్పీహెచ్ తెర్లాం,బి.రేవతి, ఆర్ సమీరా జడ్పీహెచ్ చల్లపేట, ఎం.అంజలి జడ్పీహెచ్ పెరుమాలి విద్యార్థులు మన రాష్ట్రం తరఫున ఆడనున్నారని కోచ్ అండ్ జడ్పీ హెచ్ బాడంగి పిడి గొర్లె బంగారునాయుడు తెలిపారు.జాతీయ పోటీలకు విద్యార్థుల ఎంపికలో కీలక భూమిక పోషించిన బాడంగి పాఠశాల పిడి మరియు కోచ్ జి.బంగారునాయుడు,వి ద్యార్థులను,సీనియర్ ప్లేయర్ అండ్ కోచ్ ఎం.ప్రకాష్, మేనేజర్ బి.శ్రీనివాసరావుని ఎస్‌జిఎఫ్ సెక్రెటరీ ఎల్వి రమణ,బాడంగి పాఠశాల హెచ్ఎం దత్తి.సత్యన్నారాయణ మరియు పాఠశాల సిబ్బంది అభినందించారు.

ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్న ప్రభుత్వం

విశాలాంధ్ర-గజపతినగరం : ప్రజలను తప్పు ద్రోవ ప్రకటించే విధంగా ప్రభుత్వం వ్యవహరిస్తుందని భారతీయ జనతా పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు దేవర ఈశ్వరరావు అన్నారు బుధవారం తమ పార్టీ కార్యాలయం ఆవరణలో విలేకరుల సమావేశం నిర్వహించారు అనంతరం ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ పథకాలను రాష్ట్ర ప్రభుత్వ పథకాలుగా చెప్పుకుంటూ ముఖ్యమంత్రి ఫోటోలు వేసుకోవడం ఎంతవరకు సబబు అని అన్నారు అలాగే సీనియర్ బిజెపి నాయకులు అయ్యంగారి కామేష్ మాట్లాడుతూ ప్రజలను తప్పు ద్రోవ పట్టించున్నారని అన్నారు ఇది ప్రజలు గ్రహించాలని కోరారు అనంతరం బిజెపి మహిళ నాయకురాలు ప్రగడ కళ్యాణి మాట్లాడుతూ సుకన్య సమృద్ధి యోజన పథకం గూర్చి వివరించారు అందరూ మహిళలు ఈ సుకన్య సమృద్ధి యోజన పథకం వినియోగించుకోవాలని అలాగే 12 వేల మంది మహిళలు ఈ పథకంలో భాగస్వాములయ్యారని అలాగే ఉజ్వల గ్యాస్ కనెక్షన్ గురించి తెలిపారు ఈ కార్యక్రమంలో బిజెపి ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు పాగిరి గౌరీ బిజెపి నాయకులు లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

గోకపేటలో పాఠశాల భవన నిర్మాణానికి డిప్యూటీ స్పీకర్ కోలగట్ల శంకుస్థాపన

విశాలాంధ్ర-విజయనగరం టౌన్: నగరంలోని 38వ డివిజన్ గోకపేటలో రౌండ్ టేబుల్ ఆధ్వర్యంలో నిర్మించ తలపెట్టిన పాఠశాల భవన నిర్మాణానికి డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి శంకుస్థాపన చేశారు. ముందుగా రౌండ్ టేబుల్ ప్రతినిధులు భూమి పూజ చేసి అనంతరం సర్వదేవతారాధన చేపట్టారు. నగరంలో మూడవ భవనంగా నిర్మిస్తున్న రౌండ్ టేబుల్ ప్రతినిధులకు డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా స్థానిక కార్పొరేటర్ సంధ్యారాణి మాట్లాడుతూ తమ డివిజన్ ప్రాంతం గోకపేటలో శిథిలావస్థకు చేరిన పాఠశాల పరిస్థితిని డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి దృష్టికి తీసుకువెళ్ళామన్నారు. దీంతో స్పందించిన ఆయన రౌండ్ టేబుల్ ప్రతినిధులతో సంప్రదింపులు జరిపారన్నారు. యువజన నాయకులు ఈశ్వర్ కౌశిక్ ప్రోత్సాహంతో రౌండ్‌టేబుల్ ప్రతినిధులు పాఠశాల భవన నిర్మాణానికి ముందుకు వచ్చారన్నారు. దీంతో 32 లక్షల రూపాయలు వెచ్చించి పాఠశాల భవనాన్ని నిర్మిస్తున్నట్లు తెలిపారు. గతంలో అయ్యన్నపేట, కాళ వీధి ప్రాంతాలలో రెండు పాఠశాలల భవనాలను రౌండ్ టేబుల్ ప్రతినిధులు నిర్మించారన్నారు. తమ విజ్ఞప్తి మేరకు గోకపేటలో పాఠశాల నిర్మించడం సంతోషంగా ఉందన్నారు. రౌండ్ టేబుల్ చైర్మన్ దినేష్ మాట్లాడుతూ పేద విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించడమే ధ్యేయంగా తమ సంస్థ దేశవ్యాప్తంగా సేవలు అందిస్తోందన్నారు. ఇందులో భాగంగానే శిథిలావస్థకు చేరుకున్న పాఠశాలల పునర్నిర్మాణానికి తమ వంతు సహాయం అందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మేయర్ విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్ కోలగట్ల శ్రావణి, కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు ఈశ్వర్ కౌశిక్, జోనల్ ఇన్చార్జ్ డాక్టర్ వి ఎస్ ప్రసాద్, మండల విద్యాశాఖాధికారి రాజు, వైసీపీ నాయకులు నారాయణప్పుడు, రౌండ్ టేబుల్ సంస్థ ప్రతినిధులు రాకీ, సూర్య తేజో మూర్తి, నీలేష్ జైన్, అవినాష్ తదితరులు పాల్గొన్నారు.

పార్టీలకు అతీతంగా సంక్షేమం వైసిపికే సాధ్యం

విశాలాంధ్ర-భోగాపురం : పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందిస్తున్న నాయకుడు వైఎస్ జగన్మోహన్ రెడ్డి అని ఎంపీపీ ప్రతినిధి ఉప్పాడ సూర్యనారాయణ రెడ్డి అన్నారు. మండలంలో రాజపులోవ సచివాలయం పరిధిలో ఏర్పాటు చేసిన "ఆంధ్రప్రదేశ్ కి జగనే ఎందుకు కావాలంటే" కార్యక్రమాన్ని బుధవారం రాజపులోవ సర్పంచ్ కిలారి సన్యాసప్పడు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఉప్పాడ సూర్యనారాయణ రెడ్డి వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజపులోవ సచివాలయ బ్యాంకు ఖాతాలో డిబిటి ద్వారా నేరుగా 17 కోట్ల 69 లక్షలు జమ చేసిన ఘనత వైఎస్ జగన్మోహన్ రెడ్డి దేనని అన్నారు. అలాగే మునుపెన్నడు లేని విధంగా సంక్షేమంతో పాటు అభివృద్ధిని వై ఎస్ జగన్ పరుగులు పెట్టిస్తున్నారని అన్నారు ఈ కార్యక్రమంలో రాజపులోవ మాజీ ఎంపీటీసీ కిలారి వెంకటరమణ వైసిపి కార్యకర్తలు, నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

వచ్చే ఎన్నికలలో వైసిపికి పట్టం కట్టాలి

విశాలాంధ్ర-నెల్లిమర్ల: వచ్చే సార్వత్రిక ఎన్నికలలో వైసిపికి పట్టం కట్టాలని ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు, ఎమ్మెల్సీ పెనుమత్స సురేష్ బాబు పేర్కొన్నారు. నెల్లిమర్ల మండలం మొయిదలో బుధవారం వైఎసీ నీడ్స్ జగన్ కార్యక్రమంలో భాగంగా పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం సచివాలయంలో సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సంక్షేమ పథకాలు కొనసాగాలంటే మళ్లీ జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిని చేయాలని కోరారు. సంక్షేమ పాలన వైసిపికే సాధ్యమని చెప్పారు. కార్యక్రమంలో ఎంపీపీ అంబళ్ల సుధారాణి, జెడ్పీటీసీ గదల సన్యాసినాయుడు, వైసిపి జిల్లా ప్రధాన కార్యదర్శి అంబళ్ల శ్రీరాములు నాయుడు, వైస్ ఎంపీపీ సారిక వైకుంఠం, అట్టాడ కృష్ణ ఎంపీటీసీ సభ్యులు పెనుమత్స సంతోష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి పోటీల్లో జిందాల్ విద్యార్థులు

విశాలాంధ్ర-కొత్తవలస: రాష్ట్రస్థాయి స్కూల్ గేమ్స్ కు కొత్తవలస మండలంలోని జిందాల్ పాఠశాలకు చెందిన విద్యార్థులు ఎంపికైనట్లు జిందాల్ ప్రిన్సిపాల్ చక్రవర్తి బుధవారం తెలిపారు. ఈమధ్య జిల్లాలో నిర్వహించిన స్కూల్ గేమ్స్ కు ఆయా మంది విద్యార్థులను పంపామని అందులో ఎనిమిది మంది రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారని పేర్కొన్నారు. అండర్14 విభాగంలో హ్యాండ్ బాల్ కు గురు హిమధర్, బాస్కెట్ బాల్ కు అంకిత్ యాదవ్, ఫుట్ బాల్ కి ఓంప్రకాశ్, త్రో బాల్ కు యం.వి.ధళిల్ లు ఎంపికైనట్లు వివరించారు. పి.అప్పలనాయుడు,డి.సంధ్య తెలిపారు. అదేవిధంగా అండర్ 17విభాగంలో బాస్కెట్ బాల్ కు జి.ప్రవీణ్ కుమార్, హ్యాండ్ బాల్ కు వి. గీతిక, త్రో బాల్ కు యం.నిహారిక, ఫుట్ బాల్ కు జి.భరత్ లు ఎంపికైనట్లు తెలిపారు.మంచి ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయికి ఎంపికైన విద్యార్థులను పాఠశాల కార్యదర్శి దినేష్ శర్మ,గోపాలకృష్ణ ప్రిన్సిపాల్ చక్రవర్తి కార్యదర్శి దినేష్ శర్మ, అభినందించారు.

కుల గణన పకడ్బందీగా చేపట్టాలి

విశాలాంధ్ర-బొండపల్లి: కుల గణన పకడ్బందీగా చేపట్టాలని బొండపల్లి ఎంపీపీ చల్ల చలం నాయుడు అన్నారు బుధవారం బొండ పల్లి మండల పరిషత్ కార్యాలయం లో కుల గణనపై సర్పంచులు ఎంపీటీసీలకు శిక్షణ కార్యక్రమం చేపట్టారు ఈ శిక్షణలో నేర్చుకున్న అంశాలను వాలంటీర్లకు అవగాహన కల్పించడం ఈ నెల 27న ఈ కార్యక్రమాన్ని ప్రారంభించాలని సూచించారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రాపాక సూర్య ప్రకాష్ రావు ఎంఈవో రాజేంద్రప్రసాద్ తాసిల్దార్ ప్రసాదరావు తదితరులు పాల్గొన్నారు: ఫోటో రైట్ అప్: కుల గణన పకడ్బందీగా చేపట్టాలి.

పంటకోత ప్రయోగాన్ని పరిశీలించిన జెసి

విశాలాంధ్ర-జామి: మండలంలోని జాగరం గ్రామంలో జరుగుతున్న పంటకోత ప్రయోగాన్ని జిల్లా జాయింట్ కలెక్టర్ అశోక్ మయూర్ జిల్లా వ్యవసాయశాఖ జెడి విటి. రామారావుతో కలిసి బుధవారం పరిశీలించారు. రంగబిరుసుకి చెందిన పొలంలో నుంచి ధాన్యంను పంటకోత ప్రయోగంలో భాగంగా సేకరించారు. దీని ప్రకారం ఒక్కో బస్తా 75 కిలోల చొప్పున ఎకరాకు సుమారు 39.85కిలోలు సగటు దిగుబడిగా నిర్ధారించారు. కార్యక్రమంలో ఉద్యానశాఖ డిడి జమదగ్ని, స్థానిక తహశీల్దార్ జేహేమంత్‌కుమార్, వ్యవసాయశాఖ సహాయ సంచాలకులు ఎల్‌విజయ, మండల వ్యవసాయాధికారి పి. కిరణ్‌కుమార్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

పార్వతీపురం మన్యం

అభివృద్ధి, సంక్షేమ పథకాలను పెద్దఎత్తున అమలుచేసిన ఘనత వైసీపీ దే : ఎమ్మెల్యే జోగారావు

విశాలాంధ్ర-సీతానగరం: పెద్దఎత్తున అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాలను అమలు చేసిన ఘనత వైఎస్సార్సీపీ ప్రభుత్వానికి దక్కుతుందని ఎమ్మెల్యే జోగారావు తెలిపారు.బుధవారం మండలంలోని పెద భోగిలి గ్రామ సచివాలయం-2లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి సీఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఎందుకు కావాలంటే కార్యక్రమం నిర్వహించారు.ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే జోగారావు పాల్గొన్నారు.ముందుగా జెండాను ఆవిష్కరించారు.తదుపరి ఇంటింటికి వెళ్లి కార్యక్రమ ఆవశ్యకత గురించి వివరించారు.వివిధ పథకాల ద్వారా డిబిటి, నాన్ డిబిటి ద్వారా కోట్లాది రూపాయల పథకాలను లబ్ధిదారులకు అందించినట్లు తెలిపారు.రానున్న ఎన్నికలలో వైఎస్సార్సీపీ విజయానికోసం అంతా కష్టపడి పనిచేయాలని పిలుపునిచ్చారు.అవినీతికి తావు లేకుండా, పార్టీలకు అతీతంగా పెద్ద ఎత్తున సంక్షేమపథకాలు అమలుచేసిన ఘనత వైఎస్సార్సీపీకే దక్కుతుందన్నారు.ఈకార్యక్రమంలో మండల పార్టీఅధ్యక్షుడు బొంగు చిట్టిరాజు, ఎంపిపి ప్రతినిధి బలగ శ్రీరాములు, జెడ్పీటీసీ బాబ్జి, జే సి ఎస్ కన్వీనర్ సురేష్,స్థానిక సచివాలయ కన్వీనర్లు రమేష్, కుర్మారావు, వార్డు మెంబర్ పిల్లినీష్, పిల్లి సంధ్య,ఎంపిటిసిలు ఎస్.కిరణ్, బురిడి సూర్యనారాయణ ఆర్విపార్థసారథి, అంబటి కృష్ణనారాయణ, ముకుందరావు, బక్కు సూర్యనారాయణ,కురమాన శ్రీనివాసరావు మండల వైసీపీ సీనియర్ నాయకులు, వివిధ గ్రామాల సర్పంచ్లు, ఎంపీటీసీ సభ్యులు, నాయకులు, కార్యకర్తలు, వాలంటీర్లు, ప్రజలు పాల్గొన్నారు.

విద్యార్థులు ఉన్నత చదువులు చదవాలి : ఐటిడిఏ పీవో

విశాలాంధ్ర-సీతంపేట: ఐటిడిఏ పీవో కల్పనకుమారి విద్యార్థులకు అవసరం పెట్టి విద్యార్థులకు పాఠాలు బోధించారు. విద్యార్థులంతా ఉన్న చదువులు చదివి దేశ అభివృద్ధికి పాటుపడాలని సూచించారు. బుధవారం మల్లి గురుకుల పాఠశాలను పీవో పరిశీలించారు. ఈ సందర్భంగా 10వ తరగతి విద్యార్థులతో మాట్లాడారు. లెక్కలు, మ్యాథ్స్, హిందీ, జాగ్రఫీ సబ్జెక్టులను బోధించారు. పాఠశాల అయిపోయిన తర్వాత అదనంగా నిర్వహించే స్టడీ అవర్లను విద్యార్థులు వినియోగించుకోవాలని అన్నారు. ఆ సమయంలో అన్ని సబ్జెక్టులకు సంబంధించిన సందేహాలను నివృత్తి చేసుకోవాలన్నారు. విద్యార్థులకు పలు ప్రశ్నలు వేసి సమాధానాలు రాబట్టారు. అనంతరం ఉపాధ్యాయులతో మాట్లాడారు. బోధనా సామర్థ్యాలు పెంపొందించేందుకు పలు సూచనలు చేశారు. విద్యార్థుల విద్యా ప్రమాణాలను పెంచాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఇతర ఉపాధ్యాయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ట్రాక్టర్ ఢీకొని వ్యక్తికి గాయాలు



విశాలాంధ్ర-బెలగాం: (ట్రాక్టర్ ఢీకొని వ్యక్తికి గాయాలైన సంఘటన బుధవారం ఉదయం చోటుచేసుకుంది. పార్వతీపురం జిల్లా ఆసుపత్రి ఔట్ పోస్టు పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. బలిజిపేట మండలం పణుకువలస గ్రామానికి చెందిన సంకా శోకనాథ్ గుప్తా అనే షావుకారు సామానుల కొరకు పణుకువలస నుండి బొబ్బిలి టీవీఎస్ షోరూమ్ బండిపై వెళ్ళు చుండగా మార్గమధ్యలో పణుకువలస దాటిన తరువాత పేటబంద మలుపు వద్ద ఎదురుగా శివరాంపురం జంక్షన్ వైపు నుండి పణుకువలస వైపు వెళ్తున్న ట్రాక్టర్ ఢీ కొట్టింది. ఈసంఘటనలో గుప్తాకు తీవ్ర గాయాలయ్యాయి. గమనించిన స్థానికులు108 ద్వారా పార్వతీపురం జిల్లా ఆసుపత్రికి తరలించగా వైద్యులు చికిత్స అందించారు. ఔట్ పోస్టు పోలీసులు వివరాలు నమోదు చేసినట్లు తెలిపారు.

కార్మిక రైతు మహా ధర్నా జయప్రదం చేయండి

ఏఐటియుసి జిల్లా కార్యదర్శి జీవన్న

విశాలాంధ్ర-కురుపాం: దేశవ్యాప్తంగా కార్మిక ఉద్యోగ రైతు సంఘాల పిలుపుమేరకు విజయవాడలో నవంబరు 27, 28 తేదీల్లో జింఖానా గ్రౌండ్‌లోజరిగే కార్మిక రైతు మహా ధర్నాకు వందలాదిమంది కదిలి రావాలని ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి టీ. జీవన్న అన్నారు , కరపత్రాలు విడుదల చేస్తూ మాట్లాడుతూ .. కురుపాం లో కార్మికులకు రైతులకు ప్రజలకు దేశానికి వ్యతిరేకమైన వినాశకర కార్పొరేట్ అనుకూల విధానాలను కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం దూకుడుగా అమలు చేస్తుందని, ఇటువంటి ప్రభుత్వాన్ని అధికారం నుండి దించివేయాలని మార్చి అని ,కొత్తగా కేంద్రంలో, రాష్ట్రంలో అధికారంలోకి వచ్చే ప్రభుత్వాలు ఈ కార్మిక రైతు వ్యతిరేక విధానాలను అమలు చేయడానికి భయపడే స్థాయిలో కార్మిక, రైతు ఐక్య పోరాటాలు పెరగాలని, ఈ దిశలో విజయవాడ మహాధర్నాలో పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ధరలను నియంత్రించాలని ఆహార మందుల వ్యవసాయ ఉపకరణాలపై జిఎస్టి రద్దు చేయాలని పెట్రోల్ డీజిల్ వంట గ్యాస్ పై ఎక్సైజ్ పన్నులు గణనీయంగా తగ్గించాలని. రైల్వే రాయితీలు పునరుద్ధరించాలని పాసింజర్ రైలు పునరుద్ధరించాలని. ప్రజా పంపిణీ పథకాన్ని విస్తృతం చేసి ఆహార భద్రత కల్పించాలని. కనీస వేతనం నెలకు ?26,000 నిర్ణయించి అమలు చేయాలని, ప్రతి సంవత్సరం భారత కార్మిక మహాసభ నిర్వహించాలని. ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ నిలిపివేయాలని లీజు విధానం రద్దు చేయాలని, విశాఖ స్టీల్ ప్రైవేటీకరణను ఆపాలని కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులను రెగ్యులర్ చేయాలని విద్యుత్ సవరణ చట్టం రద్దు చేయాలని ప్రాథమిక హక్కుగా పని ప్రభుత్వ కాలనీ భర్తీ చేసిన ఉపాధి కల్పించాలని ఉపాధి హామీ పనులు రోజుకు ?600 వేతనంతో 200 రోజులకు పెంచాలని, పట్టణాలకు విస్తరించాలని, రైతుల ఉత్పత్తులకు ఉత్పత్తి ఖర్చు, కుటుంబ శ్రమ విలువకు మరో 50% కలిపి కనీస నిర్ణయించాలని, కౌలు రైతులకు గుర్తింపు కార్డులు రుణ సౌకర్యములు చేయాలని లేబర్ కోడ్లను ఉపసంహరించుకోవాలి, నూతన పెన్షన్ స్కీం రద్దు. పాత పెన్షన్ పథకం పునరుద్ధరణ కనీస ఈపిఎస్ పెన్షన్ ? 9, 000 ఇవ్వాలని, కార్పొరేట్ పన్ను పెంపు అత్యంత ధనికుల సంపద మరియు వారసత్వ పన్నుల పునరుద్ధరణ నిరసనకు భావ ప్రకటనలకు స్వేచ్ఛ, విభిన్న సంస్కృతులకు భాషలకు ప్రోత్సాహం మత స్వేచ్ఛ రక్షణ ముందు అందరికీ సమానత్వం ఇవ్వాలని ,తదితర సమస్యల పరిష్కారం కొరకు ఐక్యపోరాటాలలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మికుల జిల్లా కార్యదర్శి గురుగుబిల్లి సూరయ్య గిరిజన సంఘం నాయకులు పువ్వల ప్రసాదు వివిధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

అగ్ని ప్రమాదాలు సంభవించినపుడు తీసుకోవలసిన జాగ్రత్తలపై అవగాహన

విశాలాంధ్ర-బెలగాం: అగ్ని ప్రమాదాలు సంభవించినపుడు తీసుకోవలసిన జాగ్రత్తలు, అగ్ని ప్రమాదాలను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు పార్వతీ పురం ఎస్.ఎఫ్.ఓ. పి. పైడిరాజు అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈమేరకు పార్వతీపురం మునిసిపల్ రాయగడ రోడ్డు శివారున గల జ్యోతి ఐటిఐ పద్దతి ఎలక్ట్రికల్, గ్యాస్ & ఆయిల్ ఫైర్స్ పై అగ్నిమాపక సిబ్బంది వివిధ రకముల్లైన అగ్నిప్రమాదాల సంభవించే వేళ తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఐటిఐ విద్యార్థులకు సిబ్బందికి అవగాహన కల్పించే విధంగా తన సిబ్బందితో ఫైర్ డెమో నిర్వహించారు. అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తలను వివరించారు. ఈ కార్యక్రమంలో లకలుడ అధికారి ఎ. రమేష్, ఫైర్ మేన్ ఎ. బాబా, జి. కిషోర్, జ్యోతి ఐటిఐ కరస్పాండెంట్ కె. నాగేశ్వరరావు, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

కార్డన్ సెర్చ్‌లో నాటు సారా స్వాధీనం : నలుగురిపై కేసు

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్: జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ విక్రాంత్ పాటిల్ స్పెషల్ ఎన్ఫోర్స్‌మెంట్ బ్యూరో అడిషనల్ ఎస్పీ దిలీప్ కిరణ్ ఆదేశాల మేరకు పార్వతీ పురం మున్సిపాలిటీ పరిధిలో రెల్లివీధి లో కార్డన్ సెర్చ్ లో భాగంగా విస్తృత తనిఖీలు చేపట్టి 180 లీటర్ల నాటు సారాను సీజ్ చేసి సొండి చంద్ర, గండి బాబూరావు,రాజాన సుహాసిని, ఒడిషా రాష్ట్రానికి చెందిన కొండగొర్రి సాంబా అను వ్యక్తులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ ఈ బి ఇన్స్పెక్టర్ ఎల్.ఉపేంద్ర తెలిపారు. ఈ దాడుల్లో స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో సిబ్బంది ఎస్సైలు జి.రాజశేఖర్, వి.వి.రమణ పాల్గొన్నారు.

బదిలీ ఎపిఓ పై ఎంపిడిఓ కార్యాలయం లో దాడి

విశాలాంధ్ర-సాలూరు రూరల్: ఇటీవల సాలూరు నుండి బదిలీ పై వెళ్లిన ఉపాధి హామీ ఏపిఓ పై బుధవారం ఉదయం మండల పరిషత్ కార్యాలయం లో దాడి జరిగినట్లు తెలుస్తుంది.సదరు అధికారి ఇటీవల బదిలీ పై 593ల్లారు.తన హయాంలో జరిగిన ఉపాధిహామీ పనులకు సోషల్ ఆడిట్ జరుగుతున్నందున బుధవారం మండల పరిషత్ కార్యాలయానికి వచ్చేశారు.ఇదే సమయంలో గతంలో అవినీతి ఆరోపణలు నేపథ్యంలో సస్పెండ్ కు గురైన ఉపాధిహామీ ఉద్యోగి కార్యాలయానికి చేరుకుని బదిలీ పై వెళ్లిన ఏపిఓ తో వాగ్వివాదానికి దిగాడని తెలుస్తుంది.తన సస్పెన్షన్ కు బదిలీ పై వెళ్లిన అధికారే కారణమని ఆరోపిస్తూ తన బంధువులతో కలిసి దాడి చేసినట్లు తెలుస్తుంది.ఇంతలో తోటి ఉద్యోగులు జోక్యం చేసుకొని సస్పెన్షన్ కు గురైన వ్యక్తి కుటుంబ సభ్యులను సర్దిచెప్పి బదిలీ పై వెళ్లిన అధికారిని అక్కడనుండి బయటకు పంపించినట్లు తెలుస్తుంది.ఈ విషయం పై ఎంపీడీఓ గొల్లపల్లి పార్వతి ని వివరణ కోరగా తన కార్యాలయం మేడపైనుండి అరుపులు వినిపించాయని,అక్కడ ఏమి జరిగిందో తెలియదని పేర్కొన్నారు.ప్రస్తుత ఏపిఓ రామకృష్ణ ను వివరణ కోరగా చిన్నపాటి గొడవ జరిగిందని ఇరువురికి సర్ది చెప్పి పంపించేశామన్నారు.పై అధికారుల వివరణ ప్రకారం దాడి జరిగిన వ్యవహారమైనా ఏదైనా విషయం బయటకు పొక్కకుండా జాగ్రత్త పడినట్లు స్పష్టంగా అర్థమవుతుంది.సాక్షాత్తు మండల పరిషత్ అధికారి వారి కార్యాలయం లో ఒక ఉద్యోగి పై తోటి ఉద్యోగి బంధువులతో కలిసి దాడి చేసే స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేయకపోవడం శోచనీయం.

చిరుధాన్యాల పంటలతోనే అధిక లాభాలు

వ్యవసాయాధికారి తిరుపతిరావు

విశాలాంధ్ర-పాచిపెంట: చిరుధాన్యాల పంటలతోనే అధిక దిగుబడులు సాధించి అధిక లాభాల ఆర్జించవచ్చునని వ్యవసాయ అధికారి కే తిరుపతిరావు అన్నారు మండలంలో గల పాలు గిరిజన గ్రామాలలో వ్యవసాయ పంటలను ఆయన బుధవారం పరిశీలించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ తక్కువ నీటి ఖర్చు తక్కువ మోదపులు తక్కువ రోజులలో రైతు కంది వస్తే చిరు ధాన్యాల పంటలని ఆయన అన్నారుఇందులో భాగంగా పరిధిలో వేసిన చోడి వరి మరియు జొన్న పంటలను వ్యవసా అధికారి పరిశీలించారు ఈ సందర్భంగా రైతులతో మాట్లాడుతూ మొక్కజొన్న సాగు కంటె చిరుధాన్యాల సాగే ఉత్తమం అని అతి తక్కువ ఖర్చుతో తక్కువ రోజులలో చిరుధాన్యాల సాగులో అధిక దిగుబడి సాధించవచ్చు తెలిపారు ప్రభుత్వం కూడా చిరుధాన్యాలకు మంచి మద్దతు ధర ఇచ్చిందని తెల్లజొన్నకు క్వింటాలుకు 3225 రూపాయలు చోడి పంటకు క్వింటాలుకు 3846 రూపాయలు మద్దతు ధర ప్రకటించి ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల ద్వారా సేకరిస్తుందని తెలిపారు ఒక ఎకరం వరి సాగుకు అయ్యే నీటి ఖర్చుతో మూడు నుండి 5 ఎకరాల చిరుధాన్యాలను సాగు చేసుకునే వీలుంటుందని తెలిపారు ఈ విషయాన్ని గమనించాలని అలాగే మొక్కజొన్న పంటలో కూడా ఖరీఫ్ లో దిగుబడులు తక్కువగా ఉంటాయని కావున ఖరీఫ్ కాలంలో చిరుధాన్యాలకు ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు గిరిజన రైతులు మొక్కజొన్న పంటకు ప్రత్యామ్నాయ సేంద్రియ ఎరువులు వేస్తున్నారని ఆ సేంద్రియ ఎరువులు చిరుధాన్యాలకు వేసినట్లయితే దిగుబడులు గణనీయంగా పెరుగుతాయని తెలిపారు ఈ కార్యక్రమంలో ఎల్ టు ఐ సి ఆర్ పి విజయ్ పాల్గొన్నారు.

గడువులోగా భవన నిర్మాణాలు పూర్తి చేయాలి : కలెక్టర్



విశాలాంధ్ర-సీతానగరం: ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న ప్రాధాన్యత భవనాల నిర్మాణాలను గడువులోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు.బుధవారం మండలంలోని పెదభోగిలి, బూర్జ గ్రామాల్లోని నిర్మాణంలో ఉన్న గ్రామ సచివాలయ భవనాలను పరిశీలించి ఇంజనీరింగ్ అధికారులు, మండల పరిషత్ అధికారులతో కలిసి పరిశీలించారు. నిర్మాణదశలో ఉన్న పనులకు ఎంతమేర బిల్లులు చెల్లింపులు జరిగినవివరాలను అడిగి తెలుసుకున్నారు. నిర్మాణంలో జాప్యం జరగకుండా అవసరమైన సామాగ్రిని ముందస్తుగా ఏర్పాటు చేసుకోవాలన్నారు. నిర్మాణం పూర్తి చేసిన పనులకు సంబంధించిన బిల్లులను వెంటనే అప్లోడ్ చేయాలని, నిధులసమస్య లేనందున బిల్లులను తక్షణ చెల్లింపులు చర్యలు తీసుకుంటామన్నారు. పెదభోగిల గ్రామ సచివాలయం ఫ్లోరింగ్ పనులు త్వరితగతిన పూర్తిచేసి భవనాన్ని అప్పగించనున్నామని ఇంజనీరింగ్ అధికారులు కలెక్టర్ కు తెలిపారు. ఇంజనీరింగ్ అధికారులు నిర్మాణపనులు పూర్తికి ఇచ్చిన సమయం ప్రకారం పూర్తి చేయాలని ఆదేశించారు. జాప్యం జరుగరాదని స్పష్టం చేశారు. ప్రాధాన్యతా భవనాలు పూర్తి చేసి అవసరమైన వసతిని సంబంధిత శాఖలకు సమకూర్చాలన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ అధికారి డిఈవో ఎంవిఆర్ కృష్ణాజీ, డీఈ రత్నకుమార్, ఎంపీడీఓ కృష్ణ మహేష్ రెడ్డి,ఏఈలు చంద్రమౌళి, రెవెన్యూ ఇన్స్పెక్టర్ శ్రీనివాసరావు, సర్పంచులు, ఎంపీటీసీలు, గుత్తేదారులు, గ్రామసచివాలయ ఇంజనీరింగ్ సహాయకులు, పాల్గొన్నారు.

శాశ్వత బెయిలు మంజూరుతో సంబరాలు

విశాలాంధ్ర-పార్వతీపురం: కురుపాం నియోజకవర్గం గుమ్మలక్ష్మీపురం మండలం గుమ్మలక్ష్మీపురం గ్రామంలో శాశ్వత బెయిలు వచ్చినందుకు సంబరాలు జరిగాయి తర్వాత బాబు షూరిటీ భవిష్యత్ గ్యారంటీ అనే కార్యక్రమం నిర్వహించారు. దీనిలో భాగంగా తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ జగదీశ్వర్ మండల పార్టీ అధ్యక్షులు పాడి సుధ అరుగు పార్లమెంటు మహిళా కార్యవర్గ కార్యదర్శి కళావతి మండల మహిళా కార్యదర్శి జానకి మాజీ సర్పంచ్ దమయంతి, రామారావు క్లస్టర్ ఇంచార్జ్ వెంకట్రావు, దామోదరు రాజు నరేష్, రాజేష్, చిన్న, భూతి ఇంచార్జ్ రామారావు, భూతి ఇన్చార్జి బాల మాసయ్య, రాజేష్, మల్లికార్జున్, గౌడు రాజేష్ గౌడ్ భాస్కరరావు కార్తీక్ రాయుడు, చిరంజీవి, బుద్దేశ్వర, యువరాజు, మాధవరావు , వెంకట్రావు, రమేష్, సురేష్ తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అందరూ కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

రూ.10లక్షల నిధులతో సీసీ రోడ్డు, డ్రైన్ల నిర్మాణ పనులకు శంఖుస్థాపన పూజలు

విశాలాంధ్ర-శృంగవరపుకోట: ఎస్.కోట మేజర్ పంచాయితీ కార్యాలయం వద్ద నుండి ఎస్సీ కాలనీ జంక్షన్ వద్ద గల డాక్టర్ అంబేద్కర్ విగ్రహం వరకు జిల్లాపరిషత్ నిధులు రూ.10:00 లక్షల అంచనా విలువతో సి.సి రోడ్డు, కాలువల నిర్మాణ పనులకు ఎంపీపీ ఎస్.సోమేశ్వరరావు, ఎమ్మెల్సీ రఘురాజు సతీమణి, వైస్ ఎంపీపీ ఇందుకూరి సుధారాజు, సర్పంచ్ జి.సంతోషికుమారి బుధవారం శంఖుస్థాపన పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎం.పి.టి.సిలు సింహాచలం, మోపాడ గౌరీశ్వరి, దారగిరి, మజ్జి దేవి, వార్డు మెంబర్ మామిడి కృష్ణవేణి, నాయకులు రమణ, సూరి అప్పారావు, కార్తీక్, మోపాడ శ్రీను, ఇంజనీరింగ్ అధికార సత్యనారాయణ పాల్గొన్నారు.

కొత్త మోటారుతో తీరిన నీటి సమస్య

విశాలాంధ్ర-తెర్లాం : మండంలో పెరుమాళి గ్రామ పంచాయతీ టెక్కలి వలస గ్రామంలో పబ్లిక్ కొళాయి టాంక్ మోటర్ తరుచూ మరమ్మతులకు గురౌతుండడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. మోటారు ను ఎన్ని సార్లు మరమ్మతులు చేయిస్తున్నా బాగవక పోవడం తో పంచాయితీ సర్పంచ్ ప్రతినిధి అప్పచ్చిరాజు, పంచాయితీ కార్యదర్శి బి.వెంకట్ అధ్వర్యంలో వాటర్ టాంక్ కొత్త మోటర్ కొనుగోలుచేసి వేయించడం తో ఇక నుండి నీటికి ఇబ్బంది ఉండదని ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

24న శ్రీ జగద్గురు వీరబ్రహ్మేంద్రస్వామి కాంస్య విగ్రహావిష్కరణ

విశాలాంధ్ర-విజయనగరం టౌన్: నగరపాలక సంస్థ కార్యాలయం జంక్షన్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీశ్రీశ్రీ జగద్గురు వీరబ్రహ్మేంద్రస్వామి పంచలోహ (కాంస్య) విగ్రహావిష్కరణ ఈనెల 24వ తేదీన నిర్వహించనున్నట్లు విశ్వబ్రాహ్మణ సంక్షేమ సంఘం ప్రతినిధులు వెల్లడించారు. ఈ మేరకు ఆ ప్రాంతంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. 4వ డివిజన్ కార్పొరేటర్ మారోజు శ్రీనివాసరావు మాట్లాడుతూ కాలజ్ఞానాన్ని రచించి, భూత భవిష్యత్తు కాలాలను అప్రమత్తం చేస్తున్న వీరబ్రహ్మేంద్ర స్వామి విగ్రహాన్ని నగరంలో ఏర్పాటు చేయడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. నగరాన్ని అభివృద్ధి చేస్తున్న డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి ప్రత్యేక చొరవతో బ్రహ్మంగారి విగ్రహాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈనెల 24వ తేదీన జడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి చేతుల మీదుగా విగ్రహాన్ని ఆవిష్కరించనున్నట్లు చెప్పారు. విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ జనా ప్రసాద్ మాట్లాడుతూ తమ సామాజిక వర్గానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేసిందన్నారు. ఇందులో భాగంగా బ్రహ్మంగారి విగ్రహాన్ని నెలకొల్పి, ప్రారంభోత్సవం చేయడానికి సహకరించిన అందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు బొద్దూరు లక్ష్మణరావు, విశ్వబ్రాహ్మణ సంక్షేమ సంఘం ప్రతినిధులు వరాహాచారి, లక్కోజు అప్పలరాజు, బంగారు దేవుడు, వేముల రాంప్రసాద్, కొండపల్లి అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

శిశువుల ఆరోగ్య పర్యవేక్షణకు హెచ్‌బివైసీ కిట్లు పంపిణీ

విశాలాంధ్ర-బెలగాం: శిశువుల ఆరోగ్య పర్యవేక్షణకు సంబంచిన హెచ్బివైసి కిట్లు పంపిణీ జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ బి. జగన్నాథరావు చేతులమీదుగా ఆశా కార్యకర్తలకు బుధవారం ఆరోగ్య కార్యాలయంలో ప్రారంభించి అందజేయడం జరిగింది. జిల్లాకు మొత్తం1579 హెచ్బివైసి కిట్లు వైద్యారోగ్య శాఖ నుండి వచ్చాయని వీటిని బుధవారం నుండి జిల్లాలో ఉన్న అన్ని ప్రాథమిక, పట్టణ ఆరోగ్య కేంద్రాల పరిధిలో ఉన్న ఆశా కార్యకర్తలకు అందజేయడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ జగన్నాథరావు మాట్లాడుతూ ప్రతీ కిట్ లో ఐదు వస్తువులు ఉంటాయని బిడ్డ ఆరోగ్య సంరక్షణ, ఎదుగుదల పరిశీలన తెలుసుకునేందుకు ఇవి అవసరమవుతాయని, ఆశా కార్యకర్తలు శిశువుల గృహ సందర్శనలు చేసి వీటిని వినియోగించే విధానాన్ని, ఆవశ్యకతను తల్లిదండ్రులకు వివరించాలన్నారు. ముఖ్యంగా శీతాకాలంలో బిడ్డను ఏ విధంగా వెచ్చగా ఉంచాలో వివరించాలన్నారు. ఆరు నెలలు దాటిన పిల్లలకు అదనపు ఆహారం ఏ విధంగా ఇవ్వాలి, ఆయా వయస్సు బట్టి కిట్ లో ఇవ్వబడిన వస్తువులను ఉపయోగించి శిశువు స్పందించే విధానం పరిశీలించాలన్నారు. సమస్యలు గుర్తిస్తే వైద్యాధికారి ద్వారా జిల్లా కేంద్రంలో డిఈఐసికి రిఫర్ చేయాలన్నారు. జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి (డిఐఓ) డాక్టర్ టి. జగన్మోహనరావు మాట్లాడుతూ ఆశా కార్యకర్తలు వారి పరిధిలో 3,6,9,12,15 నెలల వయస్సు పిల్లల గృహ సందర్శనలు చేసి ఆరోగ్య వివరాలు ఇవ్వబడిన హెచ్బివైసి యాప్ లో నమోదు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డిపిహెచ్ఎన్ఓ ఉషారాణి, సిబ్బంది ఆదిలక్ష్మి, విజయలక్ష్మి, జయగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ దీపాలంకరణలో సత్యసాయి గీతా మందిరం



విశాలాంధ్ర-గజపతినగరం : గజపతి నగరంలోని భగవాన్ సత్య సాయి బాబా గీతా మందిరం విద్యుత్ దీపాలంకరణతో విరజిల్లుతుంది గురువారం సత్యసాయి బాబా జన్మదిన వేడుకలు పురస్కరించుకొని కన్వీనర్ వెంకటేష్ ఆధ్వర్యంలో సభ్యులు గీతా మందిరాన్ని విద్యుత్ దీపాలంకరణతో సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు ఇది భక్తులను విశేషంగా ఆకట్టుకుంది.

సమస్యలు పరిష్కరించాలని డిమాండ్



విశాలాంధ్ర-గజపతినగరం : ప్రభుత్వ కళాశాలలో పలు సమస్యలతో డిగ్రీ విద్యార్థులు సతమతం అవుతున్నారని ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి డి రాము అన్నారు బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ నాడు నేడు పనులు నిలిచిపోవడంతో వచ్చిన స్టాక్ అలాగే ఉండి పోయిందని ఆర్ఓ ప్లాంట్ ఎప్పటికప్పుడు పాడైపోతుందని విద్యార్థులకు బాత్రూములు క్లీన్ చేయడం లేదని పలు సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు ఈ సమస్యలను ప్రిన్సిపల్ దృష్టికి తీసుకు వెళ్లినట్టు తెలిపారు.

ఉపాధ్యాయులు శిక్షణను పరిశీలించిన మన్యం డీఈవో

విశాలాంధ్ర-సీతంపేట: ఐటిడిఏ పరిధిలో గల హడ్డుబంగి బాలికల ఆశ్రమ పాఠశాలలో రెండు రోజులుగా జరుగుతున్న ప్రైమరీ స్కూలు ఉపాధ్యాయులకు ఇంగ్లీష్ లిప్ శిక్షణ కార్యక్రమం నిర్వహణపై సడన్ విజిట్ పార్వతీపురం మన్యం డీఈవో ఎస్ ప్రేమ్ కుమార్ పరిశీలించారు. ఈ సందర్భంగా డీఈవో మాట్లాడుతూ విద్యార్థులకు అన్ని సబ్జెక్టుల్లో సులభతరంగా అర్థమయ్యే రీతిలో విద్యా బోధన అందించాలని విద్యార్థులు విద్యార్థులకు గ్రేడింగ్ విధానం చేసి అందరూ బాగా చదువుకునేటట్టు ఉపాధ్యాయులు తర్ఫీదు ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఐటిడిఏ ఉప విద్యాశాఖ అధికారి ఏ లిల్లీరాణి, హెచ్ఎం ఉమావాణి, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

ధర్మపురిలో నూతన సిసి రహదారులకు డిప్యూటీ స్పీకర్ కోలగట్ల శంకుస్థాపన

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : నగరంలోని 30వ డివిజన్ ధర్మపురి ప్రాంతంలో నూతనంగా ఏర్పాటుచేయనున్న సిసి రహదారులకు డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి శంకుస్థాపన చేశారు. అలాగే స్థానికంగా ఉన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వీధిదీపాలు ఏర్పాటుకు తక్షణం చొరవ చెప్పాలని అధికారులకు ఆదేశించారు. ఈ సందర్భంగా మేయర్ విజయలక్ష్మి మాట్లాడుతూ ధర్మపురి లో 6 లక్షల రూపాయలతో సిసి రహదారులు ఏర్పాటుకు డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి శ్రీకారం చుట్టడం ఆనందంగా ఉందన్నారు. అన్ని ప్రాంతాలలో అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించడమే ధ్యేయంగా ఆయన కృషి చేస్తున్నారన్నారు. ప్రతిరోజు ఏదో ఒక ప్రాంతంలో అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతూ ఆదర్శంగా నిలుస్తున్నారన్నారు. స్థానిక కార్పొరేటర్ పతివాడ గణపతి రావు మాట్లాడుతూ తమ డివిజన్ అభివృద్ధి దిశగా అడుగులు వేయడానికి డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి కారణమని అన్నారు. తాగునీటి సమస్యకు పరిష్కారం చూపి వాటర్ ట్యాంక్ నిర్మాణానికి కృషి చేశారన్నారు. దీంతో తమ డివిజన్ ప్రాంత వాసులకు ఆయన అపర భగీరథుడు లా కనిపిస్తున్నారని తెలిపారు. శంకుస్థాపన చేసిన వెంటనే పనులు పూర్తయ్యే విధంగా పర్యవేక్షించి ప్రారంభోత్సవాలను కూడా చేపట్టడం విశేషం అన్నారు. ఈ కార్యక్రమంలో జోనల్ ఇన్చార్జి మారం బాల బ్రహ్మారెడ్డి, వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

జగనన్నకు చెబుదాంకు అనూహ్య స్పందన

వేపాడకు విచ్చేసిన జిల్లా యంత్రాంగం
80కి పైగా సమర్పించిన వినతులు
సానుకూలంగా స్పందించిన కలెక్టర్, జేసీ, ఆర్డీఓలు

విశాలాంధ్ర-వేపాడ: మండల కేంద్రం వేపాడ మండలపరిషత్ సమావేశ మందిరంలో బుధవారం ఏర్పాటు చేసిన జగనన్నకు చెబుదాం కార్యక్రమానికి అనూహ్య స్పందన లభించింది.జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి, జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్, ఆర్డీఓ సూర్యకళ, జడ్పీ సిఈఓ రాజకుమార్ లు హాజరై ప్రజల నుంచి విజ్ఞప్తులు తీసుకొని సమస్యలను సానుకూలంగా విని పరిష్కారం కోసం సంబంధిత అధికారులతో అక్కడికక్కడే మాట్లాడి పరిష్కారం కోసం ఆదేశాలు జారిచేసారు. అన్ని శాఖలకు చెందిన జిల్లా యంత్రాంగం మొత్తం వేపాడ కదలి వచ్చి వినతులు స్వీకరించి పరిష్కారం కోసం నడుం బిగించారు. వచ్చిన వినతులపై శాఖలవారీగా అధికారులను పిలిచి జవాబుదారీ తనంగా వ్యవహారించారు. ఈ జగనన్నకు చెబుదాం స్పందన కార్యక్రమంలో అర్జీదారులనుండి 80కు పైగా వినతులు రాగా వాటిలో ఎక్కువగా పింఛన్లు, భూతగాదాలు, ఇల్లులు, ఇళ్ల స్థలాలు, ఇళ్ల మధ్య రహదారి,విద్యుత్,వ్యక్తిగత సమస్యలు వంటి అంశాలపై ప్రజలు అర్జీలను సమర్పించారు.స్పందన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి 11.30గంటలకు వచ్చి మధ్యాహ్నం 1.30గంటలకు వెళ్లిపోయారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధికార యంత్రాంగంతో పాటు మండల ప్రత్యేక అధికారి లక్ష్మీనారాయణ,మండలస్థాయిలో ఎంపీడీఓ పట్నాయక్, మండల తహసీల్దార్ ప్రసన్నకుమార్, ఉప తహసీల్దార్ సన్యాసినాయుడు, ఉపాధి హామీ ఏపీఓ ఆదిలక్ష్మి, వైస్సార్ క్రాంతిపదం ఏపీఎం శ్రీనివాసరావు, ఆర్ డబ్ల్యూ ఎస్ ఏఈ దేవి, సిఎస్డీటీ ఇందిరా, ఏపీఈపిడీసిఎల్ ఏఈ చప్ప సూరిబాబు, ఐసీడిఎస్ సిడీపీఓ రొంగలి ఉమాదేవి,శృంగవరపుకోట సర్కిల్ ఇనెస్పెక్టర్ బాల సూర్యారావు, వల్లంపూడి ఎస్సై కోనేటి రాజేష్ సచివాలయాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మురుగు మార్గం నిలుపుదలతో చెరువును తలపిస్తున్న కేజీబివీ రెసిడెన్షియల్ కాలేజీ

విశాలాంధ్ర-వంగర: మండల కేంద్రం వంగర కేజీబివీ రెసిడెన్షియల్ కాలేజీ అవరణ వెనుక బాగం చెరువులా తయారైంది. ఆ కాలేజీలోప్రతీ రోజూ విద్యార్థులు, సిబ్బందివాడుక నీరు అంతాబయటకు పోయే మార్గం లేక పోవటంతో, ఆ మురుగు నీరంతా అకాలేజీ అవరణలో నిలిచిపోతుంది.అక్కడే నిలిచిన ఈ మురుగు నీటితో అకాలేజి అవరణ అంతా నిండిపోయి దమ్ము మడా, చేరువావాన్న చందంగా తయారైంది.గతంలో ఈ కాలేజీ నుండి విద్యార్థులు వాడుక,స్నానాలు నీరు అక్కడ ఉన్నటువంటి కాల్వ నుంచి బయటకు పోయే మార్గం ఉండేది.గత కొన్ని నెలలుగా కాలేజీ విద్యార్థులు 320 మంది,అక్కడ ఉన్నటువంటి సిబ్బంది వాడుక నీరు పోయే మార్గాన్ని వంగర గ్రామ పెద్దలు నిలుపుదల చేసినట్లు తెలిసింది. నీరుబయటకు పోయే మార్గం పూర్తిగా నిలిచి పోవటంతో నీరుపోయే మార్గంలేక, ఆ కాలేజీ అవరణ మునిగిపోతుంది.దీంతో రెసిడెన్షియల్ కాలేజీ విద్యార్దులకు మురుగు ఇబ్బందులు మొదలయ్యాయి.కాలేజీ ఆవరణ పూర్తిగా తూర్పు వైపు నిండి పోతుంది.నీటితో నిండిపోవడంతో అది ఇపుడు చెరువును తలపిస్తోంది.ఈ మురుగు నీరు పోయే మార్గాన్ని నిలుపుదల చేయటంతో కాలేజీ అంతా తూర్పు వైపు నీరు పొంగి పోర్లు తుంది. మురుగు నీరు పోయే మార్గాన్ని కరణం ఏమిటన్నది పక్కన పెడితే వంగర గ్రామ పెద్దలు కాలేజీ కి ఉత్త ర,దక్షిణ భాగాన నీరు పోయే మార్గాలు ను నిలిపివేసిన తెలిసింది.దీంతో అనునిత్యం ఆ కాలేజీలో ఉన్నటువంటి 320 విద్యార్థులు, సిబ్బంది స్నానాలు, వాడుక చేసిన నీరు పోయే మార్గం లేక పోవటం వల్ల ఒక వైపు ఉన్నటువంటి కాల్వ ద్వారా బయటకు వెల్లవలసిన మురుగు నీరు పోవటానికి మార్గాన్ని మూసివేయటంతో వేరే గత్యంతరం లేక అనేక ఇబ్బందులు కు గురౌతున్నారు. అయినప్పటికి దీనిని ఎవరూ పట్టించుకోకపోవటంతో 320 విద్యార్థులు, సిబ్బంది స్నానాలు, వాడుక చేసిన నీరు పోయే మార్గం లేక పోవటం వల్ల ఒక వైపు ఉన్నటువంటి కాల్వ ద్వారా బయటకు వెల్లవలసిన మురుగు నీరు పోవటానికి మార్గాన్ని మూసివేయటంతో వేరే గత్యంతరం లేక అనేక ఇబ్బందులు కు గురౌతున్నారు. అయినప్పటికి దీనిని ఎవరూ పట్టించుకోకపోవటంతో గత కొన్నాళ్లుగా వారు తీవ్ర ఇబ్బందులకు గురికాక తప్పటం లేదు. దీంతో ఆ రెసిడెన్షియల్ కాలేజీ విద్యార్థులు, కాలేజీ సిబ్బంది సిబ్బంది దుర్వాసన తో,దోమలు వల్ల నరకాన్ని చూస్తున్నారని చెప్పకతప్పదు. చెరువును తలపిస్తున్న ప్రదేశం ను పరిశీలిస్తే,మురుగు నీరు వాసన భరించ లేని దుర్వాసన తో కనీసం ఒక్క నిముషం కూడాని అక్కడ నిలబడ లేని పరిస్థితి ఎదురైంది. గత వారం దినాలు క్రితం ఆ కాలేజీ ప్రిన్సిపాల్ సంభందిత, జిల్లా ఉన్నతాది కారులకు ఈ సమస్య పై ఫిర్యాదు చేసిననూపెద్దగా చర్యలు తీసుకొన్న దాఖలాలు చేపట్టినట్లు కనిపించటం లేదు.దీంతో ప్రిన్సిపాల్ ప్రత్యేక చొరవ తీసుకొని పూర్తిగా మురుగ మట్టితో నిండిన ఆ కాల్వలోని పూడికను తొలగించేటట్లు చర్యలు చేపట్టి, ఆకాలేజీ దక్షిణ వైపు ఇంకుడు గుంతలను ఏర్పాటు చేయించి నప్పటికీ,నీరు కొంత మేర బయటకు వచ్చిందే తప్ప పూర్తిగా నీటిని ఇంకించలేక పోవటం వల్ల మంగళవారం నాటికి పూర్తిగా మురుగు నీటితో కాల్వ, కాలేజీ ఆ వరణఅంతా మురుగు నీటితో నిండి పోయి చెరువులా తయారుకావటంతో, ఈ రోజు కాలేజీ ప్రిన్సిపాల్ కొంతవరకూ,నీటి ఇంజన్లతో బయటకు నీటిని పంపించే ఏర్పాటు చేశారు.ఈ విధంగా చేసినప్పటికీ నిత్యం ఈ విధంగా చేయటం అన్నది సాధ్యం కాదు. ఉన్నతాదికారులు వెంటనే కల్పించుకొని ఈ రెసిడెన్షియల్ కాలేజీ విద్యార్థులకు, సిబ్బందికి ఇబ్బందులు లేకుండా అవసరమైన చర్యలు తీసు కోవలసి న అవసరం ఎంతైనా ఉంది.లేనిఎడల విద్యార్థులు ఈ మురుగు తో నిత్యం నరకం చూడక తప్పదు.

ఆటో కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం బోర్డు ఏర్పాటు చేయాలి

సిటూ జిల్లా కమిటీ డిమాండ్

విశాలాంధ్ర-దత్తిరాజేరు: రాష్ట్రంలో ఉన్న ఆటో కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి, ఆటో రంగంలో ఉన్న కార్మికులందరినీ గుర్తించేలా చర్యలు చేపట్టాలని సిఐటియు జిల్లా కమిటీ ఉపాధ్యక్షులు టి. సూర్యనారాయణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం కోమటిపల్లి ఆటో జంక్షన్ వద్ద శ్రీ మజ్జి గౌరమ్మ ఆటో వర్కర్స్ యూనియన్ సిఐటియు అనుబంధం ఆధ్వర్యంలో నూతనంగా జెండా ఆవిష్కరణ, బోర్డు ఏర్పాటు చేశారు. ఆటో వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు లెంక దాలినాయుడు అధ్యక్షతన జరిగిన సభలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు తమ్మినేని సూర్య నారాయణ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. రాష్ట్రంలో రోడ్డు రవాణా రంగంలో కీలకమైన వ్యవస్థగా ప్రజలకు సేవలందిస్తున్న ఆటోరంగంపై ,నేడు అనేక టాక్సీల పేరుతో ఆటో కార్మికులు నలిగిపోతున్నారని, చలానాలు, పోలీసుల ఒత్తిడితో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, రవాణా రంగానికి ,ప్రభుత్వం రోడ్లకు సరిపడే నిధులు కేటాయించకపోవడం వల్ల ఆటోలు తరచూ మరమ్మతులకు గురవుతున్నాయని, తద్వారా వచ్చే ఆదాయంలో ఎక్కువ మొత్తం ఆటో రిపేర్లకే ఖర్చు ఐపోతుందని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పెట్రోల్, డీజిల్ ధరలు అదుపు చేయలేకపోవడం వల్ల ఈ రంగంపై ఆధారపడ్డ వారి పరిస్థితి దయనీయంగా ఉందని, జిల్లాలో పరిశ్రమలు మూత పడదంతో ఉపాధి లేకపోవడం వల్ల యువత ఆటోలు నడుపుతూ జీవనోపాధి కొనసాగిస్తున్నారని, ప్రభుత్వం ఇలాంటి వారిని గుర్తించి అన్ని విధాలుగా వారికి సహాయ సహకారాలు అందించేందుకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రవాణా రంగంలో తీసుకొస్తున్న మార్పులు, రోడ్డు రవాణా కార్మికులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నాయని, ఈనెల 27 28 తేదీల్లో ఇలాంటి విధానాలపై రాష్ట్రంలో పెద్ద ఎత్తున విజయవాడలో మహాధర్న జరుగుతుందని, దీనికి కార్మిక వర్గం అంతా కదలిరావాలని కోరారు సిఐటియు జిల్లా కార్యదర్శి వి లక్ష్మి మాట్లాడుతూ, రవాణా రంగంలో కార్మికులందరూ ఐక్య పోరాటానికి సిద్ధపడాలని, సిఐటియు వారందరికీ అండగా ఉంటుందని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ జిల్లా కార్యదర్శి బర్ల అప్పలనాయుడు, బంగారయ్య, తిరుపతి ,మురళి, నాగరాజు గౌరీ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

తూర్పుకాపు వర్తక ఆత్మీయ సమావేశానికి ముఖ్య అతిధిగా శ్రీనుబాబు

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : ఈ నెల 26వ తేదిన రాష్ట్ర తూర్పుకాపు కుటుంబ సభ్యుల వర్తకుల ఆత్మీయ సమావేశం నగరంలో మసోనిక్ టెంపుల్ ఫంక్షన్ హాల్ లో జరగనున్నది.ఈ సమావేశం లో తూర్పుకాపు పారిశ్రామికా వేత్తలు, రియల్ ఎస్టేట్ బిల్డర్స్ , చిన్న పెద్ద వ్యాపార వేత్తలు, ఇతర రంగాల్లో ఉన్న తూర్పుకాపు ముఖ్య సభ్యులను ఎకతాటిపైకి తీసుకురావడం పరస్పర సహాయసహకారాలు అందించుకుంటూ వ్యాపారాలను ప్రోత్సాహించుకుంటూ ఆర్థికంగా అభివృద్ధి చెందటమే ఈ మీటింగ్ యొక్క ప్రధాన ఉద్దేశంగ నిర్వహించడం జరగనున్నది. ఈ కార్యక్రమంకి ముఖ్య అతిధిగ పల్సస్ గ్రూప్ అధినేత డాక్టర్ గేదెల శ్రీను బాబు గారు ముఖ్య అతిధిగ పాల్గొని దిశ నిర్దేశం చేయనున్నారణి ఆ సంగం అధ్యక్షులు గంటెడా మోహన్ కుమార్ తెలిపారు.ఈ మీటింగ్ లో కాపు యువతి యువకులకు జాబ్ మేళా మరియు రైతులకి సన్మాన కార్యక్రమం కూడా నిర్వహించబడుతుంది. ఈ సమావేశానికి వచ్చే వాళ్ళు తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు. ఈ మీటింగ్ ఉదయం 10 గం"లకు ప్రారంభం అవుతుందని ఈ మీటింగ్ కి వచ్చే వాళ్ళు టికేబిఎస్ అడ్మిన్ టీమ్ 9959083462, 8919738383, కి సంప్రదించాలన్నారు.

బొగ్గుల దిబ్బ దళితుల ఇళ్లు తొలగించిన చోటే నిర్మించాలి

సీపీఎం నగర కార్యదర్శి డిమాండ్



విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : బొగ్గుల దిబ్బ దళితుల ఇల్లు కూల్చేసి 10 నెలలు అయినా నేటికీ ప్రత్యామ్నాయం చూపలేదని వారంతా అద్దెలు కట్టలేక నానా ఇబ్బందులూ పడుతున్నారు. కావున వెంటనే బొగ్గుల దిబ్బ దళితుల ఇళ్లు తొలగించిన చోటే నిర్మించాలనీ సీపీఎం నగర కార్యదర్శి రెడ్డి శంకరరావు డిమాండ్ చేశారు. బుధవారం సిపిఎం కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దళితుల కు ఇళ్ల కోసం 25 న మున్సిపల్ అఫీస్ వద్ద ధర్నా చేస్తామని తెలిపారు. ఈ దర్నాకి పట్టణంలో ఉన్న దళితులు, దళిత సంఘాలు మద్దతు ఇవ్వాలని కోరారు. జగనన్న ప్రభుత్వం పట్టణాల్లో, నగరాల్లో ప్రభుత్వం భూముల్లో నివాసమున్న చోటే రెగ్యుల రైజ్ చెయ్యాలనీ జీవో నెంబర్ 60 ఇచ్చిందని. దీన్ని తక్షణమే అమలు చేయాలనీ కోరారు. దళితుల ఆత్మ గౌరవం కాపాడేందుకు సీపీఎం ఎప్పుడు వారికి అండగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో లో సీపీఎం జిల్లా కమిటి సభ్యులు రమణమ్మ. కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి అర్. ఆనంద్. బొగ్గుల దిబ్బబాధితురాలు ఎరుకలమ్మ పాల్గొన్నారు.

ప్రతీ ఇంటికి సంక్షేమ పథకాలు అందించిన ఘనత సీఎం వైఎస్ జగన్ దే

విశాలాంధ్ర-వేపాడ: రాష్ట్రంలో ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందిస్తున్న ఘనత సీఎం వైఎస్ జగన్ దేనిని మండల పార్టీ అధ్యక్షుడు ముమ్ములూరి జగ్గిబాబు అన్నారు. గ్రామానికి 15 కోట్లకు పైగా సంక్షేమ పథకాలను అందించారన్నారు. మండలంలోని వావిలపాడు గ్రామంలోని సచివాలయం వద్ద వై ఏపీ నీడ్స్ జగన్ అనే కార్యక్రమంలో భాగంగా సంక్షేమ పథకాల డిజిటల్ బోర్డును బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ మూకల కస్తూరి మండల సర్పంచుల సంఘం అధ్యక్షులు నిరుజోగి వెంకటరావు తదితరులు మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ, అభివృద్ధి పాలన, మళ్ళీ జగన్ నే ఎందుకు గెలిపించాలి, రాష్ట్రానికి జగన్ ఎందుకు అవసరం అనే అంశాలపై ప్రజలకు వివరించారు. అనంతరం పార్టీ జెండాను ఎగురవేసి, ఇంటింటికి తిరిగి పథకాలపై ప్రచారం నిర్వహించారు. భోజనాల అనంతరం గ్రామంలో పల్లె నిద్ర చేపట్టారు.ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ అడపా ఈశ్వరరావు, గ్రామ సర్పంచ్ బీల రాజేశ్వరి, కోపరేటివ్ అధ్యక్షులు వేచలపు రామమూర్తి నాయుడు, కోపరేటివ్ మాజీ అధ్యక్షులు గండి శ్రీరామ్మూర్తి, వైసిపి నాయకులు గోగాడ జగన్నాథం నాయుడు, సచివాలయం బాదిరెడ్డి శంకరరావు, పంచాయతీ కార్యదర్శి కన్నం నాయుడు,వీఆర్వో ప్రసాద్,సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు, పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.

మూఢనమ్మంతో నష్ట పోవద్దు

విశాలాంధ్ర-కొమరాడ : మూఢనమ్మంతో ధనం, ప్రాణం నష్ట పోవద్దని జన విజ్ఞాన వేదిక వ్యవస్థాపక సభ్యులు డాక్టర్ ఎంవీఆర్ కృష్ణా జీ కోరారు. బుధవారం కుమ్మరిగుంట పంచాయతీ రావికర్రవలస గిరిజన గ్రామాల్లో క్షుద్ర పూజలు జరుపుతున్నారనే సమాచారంతో గిరిజన ప్రజలను చైతన్య చేసేందుకు వారితో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా కృష్ణా జీ మాట్లాడుతూ మూఢనమ్మకాలకు దూరంగా ఉండాలని కోరారు. మంత్రాలకు చింతకాయలు రాలవని తెసుకోవాలని తెలిపారు.చదువు ద్వారానే పేదరికం పోతుందని అందరూ చదువుకోవాలని మీ కష్టం తో సంపాదించిన ధనం పిల్లల చదువుల కోసం వినియోగించాలని, సారాకు బానిస కావొద్దని సూచించారు. ప్రశ్నించడం అలవాటు చేసుకోవాలని కోరారు. వేదిక రాష్ట్ర కమిటీ సభ్యులు పి.రంజిత్ కుమార్ మాట్లాడుతూ తాము ఆచార, సాంప్రదాయాలకు వ్యతిరేకంకాదని ఆ ముసుగులో జరుగుతున్న మోసాలు, నష్టాన్ని గుర్తించాలని కోరారు. చిల్లంగి, చేతబడి పేరుతో ప్రాణాలు పోగొట్టుకోవద్దని సూచించారు. ఈకార్యక్రమంలో వేదిక జిల్లా అధ్యక్షులు డి.చంద్రమౌళి, డి.సంతోష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. ఈసందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ సాంప్రదాయం పూజలు మాత్రమే చేస్తున్నామని వివరించారు.

గౌతమ్ కు వైసీపీ యూత్ వింగ్ జోనల్ ఇంచార్జ్ అవనాపు విక్రమ్ ఆర్థిక సాయం

విశాలాంధ్ర-విజయనగరం : విజయనగరం పట్టణానికి చెందిన మార్షల్ ఆర్ట్స్ క్రీడాకారుడు కళ్యాణం గౌతమ్ కు శ్రీకాకుళం, పార్వతీపురం మన్యం అల్లూరి సీతారామరాజు జిల్లాల వై.యస్. ఆర్ కాంగ్రెస్ పార్టీ యూత్ వింగ్ జోనల్ ఇంచార్జ్ అవనాపు విక్రమ్ ఆర్థిక సాయం అందజేశారు. డిసెంబర్ 8, 9, 10వ తేదీల్లో మహారాష్ట్ర లోని ముంబై ప్రియదర్శిని స్పోర్ట్స్ కాంప్లెక్స్ లో జరగనున్న నేషనల్ ఎమెచ్యూర్ మిక్సిడ్ మార్షల్ ఆర్ట్స్ చాంపియన్ షిప్ లీగ్ (61-65 కేజీల విభాగం) లో గౌతమ్ పాల్గొంటున్నారు. అందుకు అవసరమైన ఆర్థిక సాయం విక్రమ్ అందించారు. ఈ సందర్భంగా విక్రమ్ మాట్లాడుతూ జాతీయ స్థాయి పోటీల్లో గౌతమ్ టైటిల్ విన్నర్‌గా నిలిచి, బంగారు పతాకాన్ని సాధించాలని ఆకాంక్షించారు. విద్యల నగరం విజయనగరం నుంచి జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొంటున్న గౌతమ్ కన్నవారికి, ఉన్న ఊరికి, జిల్లాకు,రాష్ట్రానికి మంచి పేరును తీసుకురావాలని అభిలషించారు.

గిరి శిఖర గ్రామం కుమ్మరిగండిని సందర్శించిన పీవో

విశాలాంధ్ర-సీతంపేట: మండలంలోని కుమ్మరి గండి గిరిశిఖర గ్రామాన్ని ఐటిడిఏ పీవో కల్పనకుమారి బుధవారం పరిశీలిం చారు. ఈ సంధర్భంగా గ్రామస్థులతో పీవో మాట్లాడారు. గ్రామంలో ఉన్న సమస్యలను అడిగి తెలుసుకొన్నారు. గ్రామానికి రోడ్డు సౌకర్యం కల్పించాలని కోరారు. అదే విధంగా కాంపిటేటివ్ పుస్తకాలు ఇప్పించాలని కోరారు. గ్రామంలో నిర్మించిన అంగన్వాడీ భవనానికి బిల్లులు చెల్లించలేదని తెలిపారు. వారు తెలిపిన సమస్యలపై పీవో సానుకూలంగా స్పందించారు. కార్యక్రమంలో ఎంపీడీవో గీతాంజలి, ఉపాధిహామీ ఏపీవో సాగర్, గృహ నిర్మాణశాఖ ఏఈ వెంకటేష్, వెలుగు ఏపీఎం, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి బాస్కెట్ బాల్ పోటీలకు ఇద్దరు ధర్మవరం విద్యార్థుల ఎంపిక

విశాలాంధ్ర- శృంగవరపుకోట: శృంగవరపు కోట మండలం, ధర్మవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన ఇద్దరు విద్యార్థులు (బాలిక, బాలుడు) ఎస్ జి ఎఫ్ రాష్ట్రస్థాయి బాస్కెట్ బాల్ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ పొట్నూరు శ్రీరాములు బుధవారం తెలిపారు. ఎస్.కోట మండలం, వెంకటరమణపేటలో జరిగిన జిల్లా స్థాయి స్కూల్ గేమ్స్ బాస్కెట్ బాల్ పోటీల నుండి ఎంపికైన విద్యార్దులు బురాడ యోగి, వీరవరపు కావ్యలు ఈనెల 24 నుండి 26వ తేదీ వరకు తూర్పుగోదావరి జిల్లాలో జరగబోవు రాష్ట్రస్థాయి ఎస్ జి ఎఫ్ అండర్-17 బాస్కెట్ బాల్ పోటీలలో వీరిద్దరూ విజయనగరం జిల్లా జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తారని శ్రీరాములు తెలిపారు. ఎంపికైన క్రీడాకారులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు బంగారు ఉమామహేశ్వరరావు, ఉప ప్రదానోపాధ్యాయులు సగుబండి శివరామకృష్ణ, రహీం షేక్ లాల్, పొట్నూరు శివాజీ, సబ్బవరపు సతీష్, తమ్మినేని రాజేష్, కృష్ణంరాజు, బుర్ర జయ, పొట్ట కళ్యాణి, పాపారావు ఇతర ఉపాధ్యాయులు అభినందనలు తెలియజేసారు. రాష్ట్ర, జాతీయ స్థాయిలో కూడా మంచి పేరు ప్రఖ్యాతులు కనబరచాలని, ఇటు పాఠశాలకు, జిల్లాకు మంచి పేరు తేవాలని ఉపాధ్యాయులు ఆకాంక్షించారు.

జీవ వైవిధ్యాన్ని పెంపొందించాలి

జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్

విశాలాంధ్ర-వేపాడ : జీవ వైవిధ్యాన్ని పెంపొందించడం ద్వారా భూసారాన్ని పరిరక్షించేందుకు కృషి చేయాలని జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్ కోరారు. ఎస్ఏబిఏఎల్ ప్రాజెక్టులో భాగంగా,జీవ వైవిధ్య భరిత వ్యవసాయ విధానాలు మరియు సుస్థిర భూ వనరుల యాజమాన్య కార్యక్రమం గురించి సంబంధిత అధికారులు, రైతులతో మండలంలోని కెజిపూడి గ్రామంలో బుధవారం సమావేశాన్ని నిర్వహించారు.ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్ మాట్లాడుతూ, కెజి పూడి పంచాయితీ పరిధిలోని 9 గ్రామాల్లో సుమారు 1700 హెక్టార్లలో ఈ కార్యక్రమాన్ని అమలు చేయనున్నట్లు చెప్పారు.జీవ వైవిధ్యాన్ని పెంపొందించడం, క్షీణిస్తున్న భూములను పునరుద్ధరించడం, ప్రకృతి వ్యవసాయ రైతులుగా తీర్చిదిద్దడం ఈ కార్యక్రమం లక్ష్యాలని తెలిపారు. వ్యక్తిగత భూములు, ఉమ్మడి భూముల తోపాటు అటవీభూముల్లో కూడా ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తామని చెప్పారు. సుస్థిర వ్యవసాయ కేంద్రం ద్వారా ప్రకృతి వ్యవసాయం చేస్తున్న రైతులకు, తమ ఉత్పత్తులకు ఆర్గానిక్ సర్టిఫికేషన్ చేయించి, ఎక్కువ ధరకు విక్రయించుకొనేందుకు అవకాశాన్ని కల్పించాలని జెసి సూచించారు. ఆర్‌వైఎస్ఎస్ డిపిఎం ఎ.ఆనందరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో రీజనల్ కోఆర్డినేటర్ వెంకటరావు, సిఎస్ఏ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ముత్యాల నాయుడు బౌతిక కాయాన్ని సందర్శించిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర-నెల్లిమర్ల: నాగ వంశం కార్పొరేషన్ డైరెక్టర్ మద్దిల వాసు తండ్రి ముత్యాల నాయుడు బౌతికాయాన్ని ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పల నాయుడు బుధవారం సందర్శించారు. నెల్లిమర్ల నగరపంచాయతీ పరిధి జరజాపుపేటలో ముత్యాలు నాయుడు అనారోగ్యంతో ఉదయం మృతిచెందారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బడ్డుకొండ వాసు కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. బౌతిక కాయాన్ని సందర్శించిన వారిలో జెడ్పీటీసీ గదల సన్యాసినాయుడు, బడ్డుకొండ ప్రదీప్ నాయుడు, వైస్ చైర్మన్ సముద్రపు రామారావు ఉన్నారు.

పది గ్రామాల రోడ్డు సమస్యను పరిష్కరించిన కలెక్టర్

డీసీసీబీ చైర్మన్, రైతుల వినతిపై సానుకూల స్పందన

తానాన చెరువువద్ద కల్వర్టునిర్మాణానికి తొలగిన అడ్డంకి

విశాలాంధ్ర-వేపాడ : జగనన్నకు చెబుదాం స్పందన కార్యక్రమానికి వేపాడ విచ్చేసిన కలెక్టర్ నాగలక్ష్మి పది గ్రామాల రహదారి సమస్యను బుధవారం పరిష్కరించారు. మండలంలోని నీలకంఠరాజపురం సమీపంలో గల తానాన చెరువు అలువు వద్ద రోడ్డు సమస్య పరిష్కారానికి పలు గ్రామాలకు చెందిన రైతులు, పెద్దలు శ్రమదానంతో కల్వర్టు నిర్మాణానికి శ్రీకారం చుట్టగా కొంతమంది ఆ నిర్మాణాన్ని అడ్డుకుంటూ కలెక్టర్ గ్రీవెన్స్ లో ఫిర్యాదు చేయగా అధికారుల సూచనల మేరకు పనులు నిలిపివేశారు. దీనిపై స్పందించిన డీసీసీబీ చైర్మన్ వేచలపు వెంకట చినరామునాయుడు పలు గ్రామాలకు చెందిన రైతులు, పెద్దలతో సమావేశం నిర్వహించి అభిప్రాయాలను సేకరించి వారందరి సంతకాలు తీసుకొని వారిని వెంటబెట్టుకొని జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కు అర్జీ సమర్పించారు. అర్జీని పరిశీలించిన జిల్లా కలెక్టర్ నా గలక్ష్మి మండల తహసీల్దార్ ను మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. పదిమందికి పనికివచ్చే పనిని అడ్డగించడం తగదని మరోసారి పరిశీలించి రోడ్డు నిర్మాణానికి అడ్డంకి లేకుండా సమస్యను పరిష్కరించాలని ఎంపీడీఓ పట్నాయక్ ను కలెక్టర్ ఆదేశించారు. అలాగే ఆర్డీఓ సూర్యకళ కూడా స్పందించి చినరాము నాయుడు సమర్పించిన అర్జీని, స్కెచ్చులను పరి శీలించి పూర్వం నుండి వావిలపాడు, చినగుడిపాల, నీలకంఠరాజపురం, పెద గుడిపాల, బల్లంకి, బానాది తదితర గ్రామాల మీదుగా అలమండ వరకు గోర్జి ఉండేదని ఇపుడు దానిని రోడ్డుగా మార్చేందుకు కల్వర్టు అవసరం ఉన్నందున ఎటువంటి అడ్డం కులు లేకుండా చూస్తామని ఆర్డీఓ స్పందనలో వెల్లడించారు. పది గ్రామాల సమస్యకు పరిష్కారం లభించడంతో ఆయా గ్రామాల రైతులు, పెద్దలు హర్షం వ్యక్తం చేసారు.

గుచ్చిమిలో ఏపీ కి సీఎం జగన్మోహన్ రెడ్డి ఎందుకుకావాలంటే కార్యక్రమం

విశాలాంధ్ర-సీతానగరం: మండలంలోని గుచ్చిమి గ్రామ సచివాలయంలో బుధవారం సాయంత్రం గ్రామసచివాలయందగ్గర ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రానికి సీఎం వైఎస్ జగన్మోహన్రెడ్డి ఎందుకు కావాలంటే కార్యక్రమాన్నిఎమ్మెల్యే జోగారావు ఆద్వర్యంలో నిర్వహించారు. సచివాలయం ఎదుట అభివృద్ధి, సంక్షేమం పనులకు సంబంధించి డిజిటల్ సైన్ బోర్డును ఎమ్మెల్యే జోగారావు ప్రారంభం చేశారు.కార్యక్రమ ఆవశ్యకతను ఎమ్మెల్యే జోగారావు వివరించారు. గుచ్చిమిలో వివిధ పథకాల ద్వారా డిబిటి, నాన్ డిబిటి ద్వారా కోట్లాది రూపాయల పథకాలను లబ్దిదారులకు అందించినట్లు తెలిపారు.సిఎం జగన్ చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాల గూర్చి వివరించారు. రానున్న ఎన్నికలలో వైఎస్సార్సీపీ విజయంకోసం అంతా కష్టపడి పనిచేయాలని పిలుపునిచ్చారు.అవినీతికి తావు లేకుండా, పార్టీలకు అతీతంగా పెద్ద ఎత్తున సంక్షేమపథకాల అమలుచేసిన ఘనత వైఎస్సార్సీపీకే దక్కుతుందన్నారు. కార్యక్రమంలో మండల పార్టీఅధ్యక్షుడు బొంగు చిట్టిరాజు, ఎంపిపి ప్రతినిది బలగ శ్రీరాములు, జెడ్పీటీసీ బాబ్జి,సర్పంచ్ ధనం ,ఎంపిటిసి జగదీష్,ఎంపిడిఓ కృష్ణమహేష్ రెడ్డి, ఈఓపిఆర్డీ కుమార్ వర్మ, వెలుగు ఏపిఎం సీసి కోటేశ్వరరావు, సెక్రెటరీ ధనలక్ష్మి,నాయకులు వెంకటరమణ మూర్తి, మన్మధరావు,ఆర్వీపార్థసారథి, అంబటి కృష్ణంనాయుడు, ఎన్ రామకృష్ణ,యు.సురేష్, ముకుందరావు, చింతల లక్ష్మణరావు, గౌరునాయుడు కురమాన శ్రీనివాసరావు, దాసరి సింహాచలం,తదితరనాయకులు పాల్గొన్నారు. అనంతరం పార్టీ జెండాను ఆవిష్కరించారు. అక్కడ నుండి నినాదాలు చేస్తూ అన్నివీదుల్లో తిరిగారు. ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం చేసిన సంక్షేమ పథకాలు గూర్చి, అభివృద్ధి పనులు గూర్చి వివరించి సీఎం జగన్ ఎందుకు అవసరమో వివరించారు.

పట్టణ తాగునీటి సమస్య ప్రభుత్వ దృష్టి లో ఉంది

రాష్ట్ర టిడ్కో చైర్మన్ జమ్మాన ప్రసన్న కుమార్

విశాలాంధ్ర పార్వతీపురం టౌన్: పట్టణ త్రాగునీటి సమస్య ఇప్పటికే ప్రభుత్వ దృష్టి కి తీసుకు వెళ్ళడం జరిగిందని రాష్ట్ర టిట్కో చైర్మన్ జమ్మాన ప్రసన్నకుమార్ అన్నారు. బుధవారం స్థానిక పలువురు వర్తకులు కార్మికులుతో కలసి స్థానిక అభివృద్ధి ఏ లక్ష్యంగా సామాజిక భాద్యతతో అనుసరిం చవలసిన విధానాలపై చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్వతీపురం లో మంచినీటి సమస్యలను విని తప్పకుండా ఈ ప్రభుత్వం అన్ని వర్గాల వారి అభ్యున్నతి కోసం పనిచేస్తుందని ఏటువంటి సమస్య ఉన్న వాటిని తన శక్తి మేరకు కృషి చేసి పరిష్కరిస్తానన్నారు. అలాగే పార్వతీపురం పురపాలక సంఘం లో మంచినీటి సమస్యను ముఖ్యమంత్రి దృష్టికి ఇప్పటికే తానూ స్వయంగా తీసుకు వెళ్ళటం జరిగిందని సమస్య పరిష్కారానికి 12 కోట్లు రూపా యలతో పనులు త్వరలో ప్రారంభం అవుతాయని తెలిపారు. కార్యక్రమంలో స్థానిక వర్తకులు కొండేటి శ్రీరామూర్తి పసుమర్తి బాలాజీ కందుకుతి శ్రీనివాస్ సంక చక్రధర్ , కార్యకర్తలు పాల్గొన్నారు.

ఉత్తమ ఎటిఎల్ స్కూల్ ఎంపికతో మెమోంటో అందజేత

విశాలాంధ్ర-పార్వతీపురం: ఇటివల పర్యటించిన రాష్ట్ర టాస్కోఫోర్స్ బృందం ఇచ్చిన రిపోర్ట్ అధారంగా మన్యం జిల్లాలలో ఉత్తమ నిర్వహణ, రికార్డుల నిర్వహణ మరియు విద్యార్థుల ప్రతిభలో మంచి ఫలితాలతో ఉన్న ప్రభుత్వ గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాల, పూతికవలస సీతంపేట మండలంకు ఉత్తమ ఎటిఎల్ స్కూల్ గా ఎంపికయింది. విజయవాడలో జరిగిన రాష్ట్ర స్థాయి వర్క్ షాపులో స్టేట్ ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీనివాసరావు చేతులమీదుగా సర్టిఫికేట్ మరియు మెమోంటో బహూకరించారు. కార్యక్రమంలో డిఎస్ఓ లక్ష్మణరావు ఎటిఎల్ ఇంచార్జి హేమలత ఉన్నారు.

సీతం కళాశాల డైరెక్టర్ శశిభూషణరావు జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : సీతం కళాశాల డైరెక్టరు మజ్జి శశిభూషణ రావు జన్మదిన వేడుకలను సీతం కళాశాలలో మరియు అనేక చోట్ల ఆనంద సందోహాలతో జరిపించారు. పలువురు పుర ప్రముఖులు, విద్యార్థినీవిద్యార్థులు, ఉపాధ్యాయులు, మరియు ఉపాధ్యాయేతర సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు పలుచోట్ల ఎన్. సి.సి మరియు ఎన్.ఎస్.ఎస్ విద్యార్థులు అన్న దాన కార్యక్రమాలు నిర్వహించారు.ఎన్.సి.సి ఆఫీసర్స్ మజ్జి వరలక్ష్మి, సత్యవేణి, శ్రీ ప్రశాంత్ 500 మందికి పైగా అన్నార్తులకు క్షుద్భాధనివారణగా నగరంలో పాతబస్టాండు వద్దనున్న కనకమహాలక్ష్మి ఆలయ సమీపంలో భోజనం సరఫరా చేసారు. ఇంత మంది ప్రేమాదరణలు లభించడం తల్లితండ్రుల ఆశీస్సులు మరియు పూర్వ జన్మ సుకృతమని శశిభూషణరావు ఆనందం వ్యక్తం చేశారు. ఇంత మంది సహాయ సహకారాలు లభిస్తూ ఉండడం వలన సీతం తప్పక అత్యున్నతవిజయశిఖరాలు అధిరోహించ గలదని ఆయన తన భరోసాతెలియచేసారు.

గ్రంధాలయానికి గ్రూప్1, 2, పోలీస్ కానిస్టేబుల్, డీఎస్సీ పుస్తకాలు అందజేసిన టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గొంప క్రిష్ణ

విశాలాంధ్ర -శృంగవరపుకోట: శృంగవరపు కోటలోని శాఖా గ్రంధాలయానికి గ్రూప్1, 2 (2 సెట్స్), పోలీస్ కానిస్టేబుల్ (2 సెట్స్), డిఎస్సీ (2 సెట్స్) తదితర పోటీ పరీక్షలకు ఉపయోగపడే 70 పుస్తకాలను సుమారు రూ.30,000/- విలువచేసేవ పుస్తకాలను తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి గొంప క్రిష్ణ బుధవారం అందజేశారు. ఖరీదైన పోటీ పరీక్షల పుస్తకాలు వితరణగా అందించిన గొంప క్రిష్ణను పాఠకులతో పాటు గ్రంథాలయ అధికారి దామోదర శ్రీధర్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా యువనేత గొంప క్రిష్ణ మాట్లాడుతూ విద్యతోనే కుటుంబాలు అభివృద్ధి చెందుతాయని, ప్రతి ఒక్క విద్యార్థి కష్టంతో కాకుండా ఇష్టపడి చదువుకోవాలని పిలుపునిచ్చారు. నేను రాజకీయాల్లోకి వచ్చింది మొదలు చేసే ప్రతి సేవలో ముందుగా నిరుద్యోగ యువతకు, విద్యార్థులకు ఉపయోగపడే పుస్తకాలు, పోటీ పరీక్షల నిర్వహణ, ఉచితంగా మెటీరియల్ అందజేయడం, చదువుకునే విద్యార్థులకు స్కాలర్షిప్పులు అందించినట్లు గొంప క్రిష్ణ గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో రాయవరపు చంద్రశేఖర్ (విశాఖ పార్లమెంట్ అధ్యక్షులు), ఆదారి ఉమామహేశ్వరరావు (గోపాలపల్లి సర్పంచ్), మాదిబోయిన మంగరాజు(ఎస్.కోట టౌన్ టీడీపీ పార్టీ ఉపాధ్యక్షులు), గనివాడ సన్యాసినాయుడు (వినాయకపల్లి సర్పంచ్), బంగారు నాయుడు (సీతమ్మపేట టీడీపీ సీనియర్ నాయకులు) పాల్గొన్నారు. .

పశువ్యాధులపట్ల జాగ్రత్త వహించండి

పశుసంవర్ధకశాఖ జెడి విశేశ్వరరావు

విశాలాంధ్ర-జామి : పశువులలో వచ్చే వ్యాధుల పట్ల సిబ్బంది తగిన జాగ్రత్త వహించాలని పశు సంవర్ధకశాఖ జెడి విశేశ్వరరావు సూచించారు. బుధవారం మండలంలోని జాగరం సచివాలయాన్ని ఆయన అకస్మికంగా తనిఖీ చేసారు. ముందుగా తమ శాఖకు సంభందించిన రికార్డులను పరిశీలించారు. అనంతరం సిబ్బందితో సచివాలయం పరిదిలో పశు వ్యాధులు, గడ్డివిత్తనాల పంపిణీ ,ఎరువుల పంపిణీ తదితర అంశాలపై చర్చించారు. అలాగే తమశాఖ ఆదీనంలో జరుగుతున్న వాక్సినేషన్ వివరాలను తెలుసుకున్నారు. విదులు సక్రమంగా నిర్వహించాలని, ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు. ఈకార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సంధ్య, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

మహిళలకు అధిక ప్రాధాన్యత ఇచ్చిన జగనన్న

జెడ్పిటిసి గొర్లె సరయు



విశాలాంధ్ర-జామి: దేశంలో ఏరాష్ట్రంలోనూ లేని విదంగా ఆంధ్ర ప్రదేశ్లో మహిళలకు ముఖ్యమంత్రి జగన్మోహణరెడ్డి అధిక ప్రాధాన్యత ఇచ్చారని, ఈవిషయం ప్రతీ మహిళా గుర్తుపెట్టుకోవాలని జెడ్పిటిసి గొర్లె సరయు అన్నారు. బుధవారం మండలంలోని జెడి వలస సచివాలయం పరిదిలో ఎపికి మళ్లీ జగన్ ఎందుకు సిఎం కావాలి అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమంలో భాగంగా ముందుగా సచివాలయం వద్ద ఏర్పాటు చేసిన సంక్షేమ పథకాల బోర్డును మండల వైసీపీ కన్వీనర్ గొర్లె రవికుమార్ ఆవిష్కరించారు. అనంతరం జెడివలస, లక్ష్మీపురం గ్రామాల ప్రజలతో నిర్వహించిన సమావేశంలో గత ప్రభుత్వ పాలన, నేడు జగన్ పాలనలో వ్యత్యాసాన్ని వివరించారు. జెడ్పిటిసి మాట్లాడుతూ పుట్టే బిడ్డనుంచి మరణించే వృద్ధుని వరకు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. మండల పార్టీ కన్వీనర్ రవికుమార్ మాట్లాడుతూ నేడు అమలు చేస్తున్నా సంక్షేమ పథకాలను ఎంతో ఆలోచనతో,ముందు చూపుతో ఏర్పాటు చేసినవి అని తెలిపారు. పేదవానికి ప్రభుత్వ సేవలును నేరుగా అందించిన ఘనత మన సిఎంకే దక్కుతుందన్నారు. ప్రతీ ఒక్కరు ఈప్రభుత్వంలో పార్టీలకు అతీతంగా లబ్దిపొందిన విషయాన్ని గుర్తు చేసుకోవాలన్నారు. ఎన్నో లక్షలమందికి ఉద్యోగాలను కల్పించిన వారి కుటుంబాలకు ఆసరా కల్పించారన్నారు. అటువంటి జగన్ మరోసారి ముఖ్యమంత్రి అయ్యేందుకు మీరంతా సహకరించాలని కోరారు.అనంతరం గ్రామంలో ఏర్పాటు చేసిన వైసీపీ పార్టీ జెండాను ఆవిష్కరించారు.ఈకార్యక్రమంలో ఎంపిపి ఎస్.అరుణ,వైస్ఎంపిపిలు గేదెల వెంకటరావు, ఎన్నింటి శేషు, కార్పోరేషన్ చలుమూరి సత్యారావు, జెసిఎస్ చైర్మన్ ఎస్.చంద్రునాయుడు, సర్పంచ్లు రామునాయుడు,అప్పాన సుబ్రహ్మణ్యం,కిలారి సూర్యారావు, సత్యం, పాటూరు రామసత్యం, పిల్లల బంగారునాయుడు, జె.సూరిదేముడు, మండల ప్రచార కమిటీ చైర్మన్ కంది నరసింగరావు,మండల యువజన విభాగం అధ్యక్షుడు పిన్నింటి రవి, ఎస్సీ సెల్ అధ్యక్షుడు సబ్బవరపు వాసు, జిల్లా నేత తోటమధు తదితరులు పాల్గొన్నారు.

పార్వతీపురం రూరల్ పోలీస్స్టేషన్ ను సందర్శించిన ఎస్పీ విక్రాంత్ పాటిల్



విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్ : పార్వతీపురం రూరల్ పోలీస్ స్టేషన్ ను వార్షిక తనిఖీ నిమిత్తం జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ సందర్శించారు. ముందుగా సిబ్బంది నుండి గౌరవ వందనం స్వీకరించారు. పార్వతీపురం రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ స్వామినాయుడు, ఎస్ఐ సింహాచలం జిల్లా ఎస్పీకి పుష్పగుచ్చం అందజేసి స్వాగతం పలికారు. అనంతరం పోలీస్ స్టేషన్ లోని ఎస్.హెచ్.ఓ, రైటర్, కంప్యూటర్, సిబ్బంది గదులను, కేస్ ప్రాపర్టీ భద్రపరిచిన గదులు, స్టేషన్ యొక్క చుట్టుపక్కల పరిసర ప్రాంతలను పరిశీలించారు. పోలీస్ స్టేషన్ నిర్వహణ, సిబ్బంది పనితీరు, విధులు, ముఖ్యమైన కేసుల దర్యాప్తు, స్టేషన్ లో నిర్వహిస్తున్న జనరల్ డైరీ, డ్యూటీ రోస్టర్, విలేజ్ రోస్టర్, ప్రాపర్టీ రిజిస్టర్, కోర్ట్ కు సంబంధించిన రికార్డ్స్, ఇతర రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు. పోలీస్ స్టేషన్ లో సీజ్ చేయబడిన వాహనాలు మొదలైన వాటి గురించి అడిగి తెలుసుకున్నారు. పెండింగ్ లో ఉన్న కేసులను ,కేసులలో దర్యాప్తు జరుగుతున్న విధానం, పురోగతి గూర్చి ఆరా తీసి సదరు కేసుల ఛేదింపునకు దోహదపడే దర్యాప్తు విధి విధానాలపై దిశానిర్దేశం చేసారు. ప్రియారిటీ కేసులు గుర్తించి స్పీడ్ ట్రయల్ ద్వారా నిందితులకు శిక్ష పడేలాగ చూడాలని, రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక దృష్టి సారించాలని, బ్లాక్ స్పాట్ లలో స్టాపర్ లను ఏర్పాటు చేయాలని, రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రజలు జాగ్రత్తగా ఉండేలా రోడ్డు భద్రతా నియమాలపై అవగాహన కల్పించి వాహన తనిఖీలు నిర్వహించాలని, ట్రాఫిక్ కు ఎటువంటి అంతరాయం జరగకుండా రాకపోకలు జరగాలని ఆదేశాలు జారీచేసారు. ఎన్ఫోర్స్మెంట్ వర్క్ (డ్రంక్ అండ్ డ్రైవ్ ఓపెన్ (డ్రింకింగ్) ఎక్కువగా నమోదుచేయాలని, రానున్న ఎలక్షన్ దృష్ట్యా గ్రామాలను సందర్శించి ముందస్తు సమాచారం సేకరించాలని సూచనలు చేశారు. స్టేషన్ పరిధిలో ఉన్న రౌడీషీటర్ లపై ప్రత్యేక దృష్టి సారించి, వారి కార్యకలాపాలపై నిరంతర నిఘా కొనసాగించాలని తెలియజేసారు. బీట్స్ బాగా పెంచి స్టేషన్ పరిధిలో జరిగే రెగ్యులర్ క్రైమ్ పై ప్రత్యేక దృష్టి సారించి దొంగతనాలను పూర్తిస్థాయి నియంత్రణ చర్యలు తీసుకోవాలని తెలియజేశారు. ఒరిస్సా రాష్ట్రం సరిహద్దు వున్నందున్న నిఘాను ఏర్పాటు చేసి అక్రమ మద్యం రవాణా, అమ్మకాలను అరికట్టేలా తగు చర్యలు తీసుకోవాలని సూచనలు చేసారు. అనంతరం, పోలీసు సిబ్బందితో జిల్లా ఎస్పీ మమేకమై, వారి యొక్క గ్రీవేన్సు అడిగి తెలుసుకొన్నారు. ఈకార్యక్రమంలో పార్వతీపురం రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ స్వామినాయుడు, పార్వతీపురం రూరల్ ఎస్ఐ సింహాచలం, సిసి సంతోష్ కుమార్ పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

కులగణన ప్రక్రియకు ప్రతి ఒక్కరూ సహకరించాలి

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : ఈనెల 27వ తేదీ నుండి ప్రారంభం కానున్న కులగణన ప్రక్రియకు ప్రతి ఒక్కరు సహకరించాలని సహాయ కమిషనర్ ప్రసాద్ రావు కోరారు. ఈ మేరకు ఆనందగజపతి ఆడిటోరియంలో కులగణన ప్రక్రియలో నిర్వహించాల్సిన విధివిధానాలపై వాలంటీర్లకు, కార్యదర్శులకు కార్యశాల నిర్వహించారు. ఉదయం, మధ్యాహ్నం రెండు విడతలుగా 61 సచివాలయాలకు సంబంధించిన కార్యదర్శులు వాలంటీర్లకు వేరువేరుగా కార్యశాల నిర్వహించారు. పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఇంటింటికి వెళ్లినప్పుడు సర్వే ఏవిధంగా చేయాలన్న అంశంపై సోదాహరణగా వివరించారు. ఈ సందర్భంగా సహాయ కమిషనర్ ప్రసాద్ రావు మీడియాతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ఈ నెల 27వ తేదీ నుండి కుల గణన ప్రక్రియ నిర్వహిస్తోందన్నారు. ఇందుకు సంబంధిత వాలంటీర్లు, కార్యదర్శులు, సిబ్బంది ఇంటింటికి వస్తారని చెప్పారు. సవివరంగా సమాధానం చెప్పినట్లయితే ప్రతి ఒక్కరి సమగ్ర వివరాలు పొందుపరిచే అవకాశం ఉంటుందన్నారు. అయితే ఈ ప్రక్రియలో ఎటువంటి అపోహలకు తావు లేకుండా వాలంటీర్లు సంబంధిత సిబ్బంది అడిగిన ప్రశ్నలకు బదులివ్వాలని అన్నారు. పూర్తి గోప్యత తో పాటు సమాచారం ఇతరులకు చేరకుండా ప్రభుత్వం తగు చర్యలు తీసుకుంటుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో టిపిఆర్ఓ సింహాచలం తదితరులు పాల్గొన్నారు.

నేడు డయల్ యువర్ ఆర్టీసీ

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : జిల్లా పరిధిలో గల విజయనగరం, ఎస్.కోట ఆర్టిసి డిపో పరిధిలో గల ప్రాంతాల ప్రయాణికుల కోసం నేడు డయల్ యువర్ డిపిటిఓ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు విజయనగరం జిల్లా ఆర్టిసి ప్రజా రవాణా అధికారి సి. హెచ్.అప్పలనారాయణ తెలిపారు. గురువారం సాయంత్రం నాలుగు గంటల నుంచి ఐదు గంటల వరకు డైల్ యువర్ డి పి టి ఓ కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. జిల్లాలో గల విజయనగరం, ఎస్. కోట డిపో పరిధిలో గల ప్రయాణికులందరూ ఎటువంటి సమస్యలున్నా ఫోన్ ద్వారా తెలిపి నివృత్తి చేసుకోవాలని ఆయన కోరారు. సమస్యలపై 9959225604, ఫోన్ నెంబరులో సంప్రదించాలన్నారు.

అంబేద్కర్ జ్ఞాన సభను విజయవంతం చేయండి

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జ్ఞానసభ, విగ్రహావిష్కరణ కార్యక్రమం డిసెంబర్ 2 తేదీన బొండపల్లి మండలం రుద్ర పాలెం గ్రామంలో జరుగనున్నదని ఆంధ్రప్రదేశ్ దళిత ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు ఆదడ మోహన్ రావు తెలియజేశారు. బుధవారం కలక్టరేట్ వద్ద గల సంఘం కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ విగ్రహావిష్కరణ కార్యక్రమానికి షాన్ రేంజర్ల రాజేష్ మాజీ ఐఏఎస్ అధికారి టి శివ శంకర్ మరియు జిల్లాలో వివిధ దళిత సంఘం నాయకులు కార్యకర్తలు హాజరవుతున్నారని, కావున ఈ కార్యక్రమానికి విచ్చేసి అందరు విచ్చేసి విజయవంతం చేయాలన్నారు జయప్రదం చేయవలసిందిగా తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉదయభాస్కర్ , బుంగా భానుమూర్తి, గోకా రమేష్ బాబు, పి వెంకట్ లక్ష్మి, కళ తదితరులు పాల్గొన్నారు.

సక్రమంగా పౌష్టికాహారం పంపిణీ చేయాలి...

పరిశరాల్లో పరిశుభ్రత పాటించాలి..

విశాలాంధ్ర-కురుపాం: ఐసిడిఎస్ ద్వారా అందిస్తున్న పౌష్టికాహారం పిల్లలు ,గర్భినీలు ,బాలింతలకు సకాలంలో సక్రమంగా పంపిణీ చేయాలని కురుపాం ప్రోజెక్టు అసిస్టెంట్ సిడిపిఓ ఎన్. రాజ్యలక్ష్మి ఆదేశించారు. బుధవారం మేజర్ పంచాయితీ కురుపాం పరిదిలోని పూతిక వలస అంగన్వాడీ కేంద్రం ను సూపర్వైజర్లు భవాని ,రమణమ్మ ,విజయ లతో ఆకస్మిక తనిఖీ చేపట్టారు. ఈసందర్భంగా లబ్దిదారులతో మాట్లాడుతూ పౌష్టికాహారం అందుతున్న తీరు అడిగి తెలుసుకున్నారు. సమస్యలు ,పంపిణీ వ్యత్యాసాలు ఉంటే నేరుగా పిర్యాదు చేయాలని సూచించారు. అనంతరం పరిశరాలను పరిశీలించి చుట్టూ పిచ్చి మొక్కలు తొలగించి,పెన్సింగ్ ఏర్పాటు చేయాలని, ముందు మురుగు నీరు నిల్వ లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని లేకుంటే దోమలు, పురుగులతో పిల్లలు ఇబ్బందులు పడతారని తక్షణమే చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈసందర్భంగా రికార్డులను సరిచూసి నిల్వలను పరిశీలించారు. కొన్ని పాడైపోయిన పాలుప్యాకెట్లు నిల్వలు గుర్తించామని తెలిపారు. అంగన్వాడీ కేంద్రం నిర్వహణ పై పిర్యాదు లు లేకుండా సక్రమంగా పనిచేయాలని అన్నారు. పౌష్టికాహారం తో పాటుగా విద్య ,శారీరక విద్య పై చైతన్య పరచాలని కోరారు. అంగన్వాడీ కార్యకర్త మీనాక్షి తదితరులు పాల్గొన్నారు.

ఎదురెదురుగా రెండు బైక్ ల డీ...ఇద్దరి కి గాయాలు

విశాలాంధ్ర-కురుపాం/గుమ్మలక్ష్మీపురం: గుమ్మ లక్ష్మీపురం మండలంలోవముతాలోని కంబగూడ వద్ద రెండు బైక్లు ఎదురెదురుగా ఢీకొని ఇద్దరికి తీవ్రగాయాలయ్యాయి. గొయిపాక నుండి కురుపాం వస్తుండగా ఘటన చోటుచేసుకుంది. మీసాల. నందిని, మీసాల రోహిత్ కాలికి తీవ్రగాయాలు అయ్యాయి. కురుపాం సామాజిక ఆరోగ్య కేంద్రం లో ప్రాధమిక చికిత్స అందించీ మెరుగైన వైద్యం కోసం పార్వతీపురం జిల్లా ఆసుపత్రికి తరలించారు. బైక్తో గుద్దించిన ఇద్దరు వ్యక్తులు పరారయ్యారు. గుమ్మ లక్ష్మీ పురం పోలీసులు కేసు నమోదు చేసి ధర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

రైతు భరోసా కేంద్రాన్ని ప్రారంభం చేసిన ఎమ్మెల్యే జోగారావు

విశాలాంధ్ర -సీతానగరం: మండలంలోని గుచ్చిమి గ్రామ సచివాలయంలో బుదవారం సాయంత్రం రూ.21.8లక్షల రూపాయలతో నిర్మించిన రైతుభరోసా కేంద్రాన్ని ఎమ్మెల్యే జోగారావు ప్రారంభం చేశారు.ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా గ్రామసచివాలయంలో సచివాలయభవనం, రైతుభరోసా కేంద్రం, వెల్ నెస్ కేంద్రాల నిర్మాణాలకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వడం జరిగిందన్నారు. మండలంలో అన్ని సచివాలయంలలో ఈమూడింటిని ప్రారంభం చేస్తామని చెప్పారు.వీటి ద్వారా ప్రజలకు అందుబాటులో ఉంది, మెరుగైన సేవలను అందిస్తున్నట్లు తెలిపారు ఈకార్యక్రమంలో మండల పార్టీఅధ్యక్షుడు బొంగు చిట్టిరాజు, ఎంపిపి ప్రతినిది బలగ శ్రీరాములు, జెడ్పీటీసీ బాబ్జి,సర్పంచ్ ధనం ,ఎంపిటిసి జగదీష్, డిఈ రత్నకుమార్, ఎంపిడిఓ కృష్ణమహేష్ రెడ్డి, మండల వ్యవసాయ అధికారి అవినాష్, మండల ఇంజినీరింగ్ అధికారి గంట చంద్రమౌళి,ఈఓపిఆర్డీ కుమార్ వర్మ , వెలుగు ఏపిఎం సీసి కోటేశ్వరరావు, సెక్రెటరీ ధనలక్ష్మి, నాయకులు వెంకటరమణ మూర్తి, మన్మధరావు, ఆర్వీపార్థ సారథి, అంబటి కృష్ణంనాయుడు, ఎన్ రామకృష్ణ,యు.సురేష్, ముకుందరావు, చింతల లక్ష్మణరావు, గౌరునాయుడు కురమాన శ్రీనివాసరావు, దాసరి సింహాచలం, నాయకులు పాల్గొన్నారు.

జిల్లా ఓటర్ లిస్టు పారదర్శకత తో ఇవ్వండి

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : జిల్లా పరిధిలో గల అన్ని నియోజకవర్గాలలో సమగ్రమైన ఓటర్ లిస్ట్ ఇవ్వాలిని విజయనగరం జిల్లా టీడీపి అధ్యక్షులు కిమిడి నాగార్జున కోరారు.బుధవారం కలెక్టరేట్ ఆవరణలో జరిగిన రాజకీయ పార్టీల సమావేశంలో కలెక్టర్ నాగలక్ష్మి కి వినతిపత్రం సమర్పించడం జరిగింది. జిల్లాలో జీరో (0)డోర్ నెంబర్ తో ఉన్న ఓట్లకు సరైన డోర్ నెంబర్ ఇవ్వాలని కోరారు. ఒకే డోర్ నెంబర్ లో 10 కన్నా ఎక్కువ ఉన్న ఓట్లను సరి చేయాలన్నారు. జిల్లాలో డబుల్ ఎంట్రీలుతో ఉన్న ఓట్లను గుర్తించి పూర్తి స్థాయిలో విచారణ జరిపించాలన్నారు. జిల్లాలో అన్ని పోలింగ్ బూతులలో శాశ్వతంగా వలస వెళ్లిన వారిని, మరణించిన వారి ఓట్లు ను పూర్తి స్థాయిలో తొలగించాలని కోరారు.

పలు పాఠశాలలను పర్యవేక్షణ చేసిన ఎంఈఓలు

విశాలాంధ్ర -సీతానగరం: మండలంలోని పాటశాలల పర్యవేక్షణ కోసం జిల్లా విద్యా శాఖాధికారి ఇద్దరు ఎంఈఓల ఆధ్వర్యంలో రెండుకమిటీలు వేసి పర్యవేక్షణ బాధ్యతలను అప్పగించారని మండల విద్యాశాఖాధికారులు సూరిదేముడు, వెంకట రమణలు తెలిపారు. ఒక్కో కమిటీలో ఒక ఎంఈఓ, ఇద్దరు స్కూల్ కాంప్లెక్స్ హెచ్ ఎంలు, ఇద్దరు స్కూల్ అసిస్టెంట్లు, ఇద్దరు సిఆర్ఎంటిలు ఉంటారని తెలిపారు.బుదవారం రెండు టీములు జోగమ్మపేట, అప్పయ్యపేట, చినభోగిలి, పెదభోగిలి పాటశాలలను తనిఖీలు నిర్వహించారు.

ఉన్నత పాఠశాలను సందర్శించిన ఎంపిడిఒ:

మండల కేంద్రంలోగల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఎంపిడిఓ కృష్ణ మహేష్ రెడ్డి బుదవారం సందర్శన చేశారు. జిల్లా కలెక్టరు ఆదేశాలు మేరకు ఎంపిడిఒకు సీతానగరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను దత్తత తీసుకున్నారు. ఎప్పటి కప్పుడు పాటశాలకు వెళ్లి పదో తరగతి విద్యార్థులకు పలుఅంశాలను బోధించి, ఉన్నతస్థాయిలో ఉండేలా వారికి పలు సూచనలు, సలహాలను ఇస్తున్నట్లు ఎంపిడిఒ తెలిపారు. ఆయనతో పాటు హెచ్ ఎం ఇళ్ళా ప్రసన్నలక్ష్మి, సిబ్బంది పాల్గొన్నారు.

బాబు తోనే బంగారు బవిష్యత్తు...

విశాలాంధ్ర-కురుపాం: తెలుగు దేశం పార్టి జాతీయ అద్యక్షుడు , మాజీ ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు తోనే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలకు బంగారు భవిష్యత్తు ఉంటుందని ఇన్చార్జి తోయక జగదీ శ్వరి అన్నారు. బుధవారం మండలంలోని ఉదయపురం పంచాయతీలో బాబు ష్యూరి టీ భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమం నియోజకవర్గ ఇన్చార్జి తోయక జగదీశ్వరి ఆధ్వర్యంలో నిర్వహిం చారు. ఈసందర్భంగా టీడీపీ మేనిఫెస్టో ప్రజలకు వివరించారు. భావితరాలకు భవిష్యత్ బాగుండాలి అంటే తప్పనిసరి గా రాభోయో ఎన్నికల లో తెలుగుదేశం పార్టికి ఓటు వేసి చంద్రబాబు ను ముఖ్యమంత్రిని చేయాలని కోరారు.నియోజకవర్గ మహిళా కార్యదర్శి వెంకటాపు భారతి, నాయకులు మల్లికార్జున, చిరంజీవి తిరుపతి తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు

రేషన్ బియ్యం వాహనాలపై నరేంద్ర మోడీ ఫోటోలను ఏర్పాటు చేయాలి

బిజెపి యువమోర్చా అధ్యక్షులు పిల్లా నవీన్

విశాలాంధ్ర-విజయనగరం టౌన్: కేంద్ర ప్రభుత్వం పేదలకు ఇస్తున్న ,రాష్ట్ర ప్రభుత్వం సరఫరా చేస్తున్న రేషన్ వాహనాలపై తక్షణమే నరేంద్ర మోడీ ఫోటోలను ఏర్పాటు చేయాలని భారతీయ జనతా పార్టీ యువమోర్చా అధ్యక్షులు పిల్లా నవీన్ డిమాండ్ చేశారు బుధవారం డి ఆర్ ఓ ఎస్ డి అనితకు డిఎస్ఓ మధుసూదన్ రావుకు జిల్లా భారతీయ జనతా పార్టీ యువ మోర్చా ఆధ్వర్యంలో వినతిపత్రం సమర్పించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిజెపి రాష్ట్ర యువమోర్చా అధ్యక్షులు మిట్టా వంశీకృష్ణ పిలుపుమేరకు రాష్ట్ర వ్యాప్తంగా ఈ కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు .ప్రధానమంత్రి గరీబ్ కళ్యాణ్ అన్న యోజనలి పథకం ద్వారా కరోనా కష్ట కాలంలో 2020 ఏప్రిల్ నుండి పేద ప్రజల కోసం ప్రారంభమైన ఈ ఉచిత బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని 2028 డిసెంబర్ వరకూ కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం పొడిగించిందనీ ప్రజలందరికీ తెలిసే విధంగా ప్రచారం చేస్తున్నామన్నారు, కానీ మన రాష్ట్రంలో మాత్రం ప్రజలకు ఇవ్వవలసిన 1/- బియ్యాన్ని ఇవ్వడంలో విఫలమైన వైకాపా ప్రభుత్వం సొమ్ము ఒకరిది సోకు ఒకరిది అనే చందాన తామే ఉచిత బియ్యాన్ని ఇస్తున్నట్లు ఏమాత్రం బిడియం లేకుండా రేషన్ వాహనాలపై కేవలం జగన్ మోహన్ రెడ్డి గా ఫొటోలను పెట్టి ప్రచారం చేసుకోవడం ఎంత వరకూ సమంజసం అని ప్రశ్నించారు. ప్రధాన కార్యదర్శి మన్నెం శ్యామ్ కుమార్ మాట్లాడుతూ గత 3 సంవత్సరాలుగా బిజెపి ప్రభుత్వం ఉచిత బియ్యం పంపిణీ చేస్తూందనీ తెలియజేస్తూ మరో 5 సంవత్సరాలు పొడిగించారనీ కానీ ఈ పథకం ద్వారా రాష్ట్రంలో లబ్ది పొందుతున్న సుమారు 3 కోట్ల 50 లక్షల మంది ప్రజలకు ఎవరు ఇస్తున్నారో తెలియద న్నారు . రాష్ట్ర ప్రభుత్వం వెంటనే తమ రేషన్ వాహనాలపై జగన్ మోహన్ రెడ్డి ఫొటో తో పాటు నరేందర్ మోడీ ఫొటోలను కూడా ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూన్నామనీ తెలిపారు. ఈ కార్యక్రమంలో యువమోర్చా నాయకులు, పల్లె రాంబాబు, గిరిజాల మురళీకృష్ణ,, సీనియర్ నాయకులు శివప్రసాద్ రెడ్డి, బూర్లె శ్రీధర్, ఇమంది సుధీర్, కంది సీతారాం, గిరిబాబు, గండికోట శాంతి, రమేష్ యాదవ్, మజ్జి రమేష్, దుర్గా ప్రసాద్, వెంకి బాబు తదితరులు పాల్గొన్నారు. ..

పోక్సో కేసులో నిందితుడికి 20 సం.ల కఠిన కారాగారం, రూ.2,500 జరిమానా

జిల్లా ఎస్పీ ఎం.దీపిక



విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : జిల్లా దిశ మహిళా పోలీసు స్టేషనులో 2020 సంవత్సరంలో నమోదైన పోక్సో కేసులో నిందితుడైన భోగాపురం మండలం పోలిపల్లి గ్రామానికి చెందిన పోలిపల్లి దుర్గారావు (22 సం.లకు) కు 20 సం.ల కఠిన కారాగార శిక్ష, రూ. 2500/-లు జరిమానా విధిస్తూ ప్రత్యేక పోక్సో న్యాయస్థానం శిక్ష విధిస్తూ నవంబరు 22న తీర్పు వెల్లడించిందని జిల్లా ఎస్పీ ఎం. దీపిక తెలిపారు.నిందితుడు పోలిపల్లి దుర్గారావు (22 సం.లు) తన ఇంటి ప్రక్కన ఉంటున్న 4 సం.ల మైనరు బాలికను తే. నవంబర్ 25-2020 న ఆటలాడిస్తానని ఇంటికి తీసుకొని వెళ్ళి, లైంగిక నేరంకు పాల్పడినట్లుగా బాలిక తల్లి ఇచ్చిన ఫిర్యాదుతో దిశ మహిళ పోలీసు స్టేషనులో తే. 26-11-2020 దిన పోక్సో చట్టం ప్రకారం కేసు నమోదు చేసి,అప్పటి దిశ మహిళా పిఎస్ డిఎస్పీ టి. త్రినాథ్ దర్యాప్తు పూర్తి చేసి, నిందితుడిని అరెస్టు చేసి, న్యాయ స్థానంలో అభియోగ పత్రం దాఖలు చేసారన్నారు. ఈ కేసును ప్రాధాన్యత కేసుల జాబితాలో చేర్చి, ప్రాసిక్యూషను త్వరితగతిన పూర్తి చేసి నిందితుడికి శిక్షపడే విధంగా చర్యలు చేపట్టామన్నారు. నిందితుడు పోలిపల్లి దుర్గారావు మైనరు బాలికపై అత్యాచారంకు పాల్పడినట్లుగా నేరం రుజువు కావడంతో స్పెషల్ జడ్జి ఫర్ పోక్సో కోర్టు కె. నాగమణి నిందితుడికి సెక్షన్ 376 (ఎబి) ఐపిసి కేసులో 20సం.లు కఠిన కారాగార శిక్ష, అదే విధంగా పోక్సో యాక్టు కేసులో మరో 20 సం.లు కఠిన కారాగార శిక్ష మరియు రూ. 2500/-ల జరిమాన విధిస్తూ తీర్పు వెల్లడించారని జిల్లా ఎస్పీ ఎం. దీపిక తెలిపారు. ఈ కేసులో నిందితుడిపై నేరం నిరూపన అయ్యే విధంగా పోలీసువారి తరుపున స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటరు మావూరి శంకరరావు వాదనలు వినిపించగా, దిశ మహిళా పోలీసు స్టేషను ప్రస్తుత డిఎస్పీ ఆర్.శ్రీనివాసరావు, ఇన్స్పెక్టరు బి.నాగేశ్వరరావు పర్యవేక్షణలో కోర్టు హెడ్ కానిస్టేబులు బి. దివ్యజ్యోతి సాక్షులను సకాలంలో కోర్టులో హాజరు పర్చారన్నారు. నిందితుడు శిక్షలను ఏక కాలంలో అనుభవించాలని, బాధితురాలికి నష్ట పరిహారంగా రూ. 5 లక్షలు అందజేయాలని తీర్పులో వెల్లడించారన్నారు. పోక్సో కేసులో త్వరితగతిన నిందితుడికి శిక్ష పడే విధంగా వ్యవహరించిన దర్యాప్తు అధికారులు, ప్రాసిక్యూషన్ అధికారులను జిల్లా ఎస్పీ ఎం. దీపిక అభినందించారు.